VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైనలు, ఆదివారం సంచిక 15 పైనలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

702984

సంపుటి 19 సంచిక 21] విజయవాడ 9—4—1969 బుధవారం [6 పేజీలు 12 పై.

భారత్‌కు రెండో జలాంతర్గామి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

భారతదేశం రెండవ జలాంతర్గామి "ఖండేరి" మేనెల ఆఖరువారానికి భారత తీరాలకు చేరవచ్చు. భారతదేశం చేరడానికి ముందు యిది ఆఖరి సారిగా కాసాబ్లాంకాలో ఆగుతుంది.

ఢిల్లీ డాక్టర్లపై ఢిల్లీ నగరపాలకుల అత్యాచారాలు: లోక్‌సభలో విమర్శ

జంటనగరాల్లో మరికొన్ని అరెస్టులు

మొత్తం అరెస్టులు 437కు పెరుగుదల

హైదరాబాద్, ఏప్రిల్ 8

గత రాత్రినుండి నేటి మధ్యాహ్నం 12 గంటలవరకు జంటనగరాల్లో మరో 83 మందిని అరెస్టుచేశారు.

దీనితో యింతవరకు అరెస్టు చేయబడినవారి సంఖ్య 437 కు పెరిగింది.

నేటి ఉదయం పాత నగరంలో కొందరు ఆందోళనాపరులు ఆర్. టి. సి. బస్సును నిప్పంటింప ప్రయత్నించారు.

వ్యక్తిని పెట్రోల్‌లో ముంచి బస్సు డీసెల్ ట్యాంకుపై పెట్టి ముట్టించారు. దీనిని గమనించి దానిపోయే ఒక సాహసికుడు వారిని చీవాట్లు పెట్టి మండుతున్న వ్యక్తిని క్రిందికి నెట్టాడు. బస్సుకు ఏ విధమైన నష్టం జరుగలేదు.

జనసంఘ్ చే మూడవ రోజు ధర్నా

రాజభవన్ ముందు 17 మంది అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 8

విషేధాజ్ఞలను ఉల్లంఘించి నేడు మూడవ రోజు రాజభవనం ముందు ధర్నా జరుపుతున్న 17మంది జనసంఘ్ కార్యకర్తలను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

వీరిలో వరంగల్‌జిల్లా జనసంఘ్ కార్యదర్శి శ్రీ జె. రామిరెడ్డి, హైదరాబాదు సంయుక్త కార్యదర్శి శ్రీ ఆంజనేయులు వున్నారు.

తెలంగాణా హక్కుల రక్షణలో జరిగిన అన్యాయాలపై ఉన్నతాధికార కమిషన్ చే విచారణ జరిపించాలనీ, రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని జనసంఘ్ డిమాండ్ చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ముగ్గురు విద్యార్థుల విధ్వంసకాండ?

కేవలం ముగ్గురు మాధ్యమిక విద్యార్థులు నేడు ఉక్కుడ 10 మిషాలపాటు బలవంతంగా బ్యాంకింగ్ సంస్థలను మూసివేయించారు. పోలీసు స్టేషన్‌కు 100 గజాల దూరములో ఒక బస్సును ఆపి అందులో ని ప్రయాణికులను దింపి రాళ్ళతో బస్సు గాజుకిటికీలను ధ్వంసం చేస్తూ వుంటే బస్సు సిబ్బంది. ప్రయాణికులు ప్రేక్షకులుగా చూస్తూ వుండిపోయారని య. ఎన్. బి. విలేకరి తెలుపుతున్నాడు.

ఈ విధ్వంస కాండను చూచి ఎదురుగా వస్తున్న బస్సులను సురక్షిత ప్రాంతాల్లో ఆపుకున్నారు.

మరో మూడుబస్సులను నేడు విద్యార్థులు ధ్వంసం చేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ విరశనం విరమణ

మూడు రోజుల నుండి నిరాహారదీక్ష సాగిస్తున్న రాష్ట్ర సహకారశాఖ మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేటి మధ్యాహ్నండీక్షను విరమించుకున్నారు.

ఢిల్లీ సమావేశం వల్ల కాంగ్రెసు కాసన మండలి సభ్యులు శ్రీ జె. రఘోత్తమరెడ్డి హర్షాన్ని ప్రకటించారు.

సర్పంచ్, ఆలేరు సర్పంచ్‌లు సమావేశమై ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును బలపరచాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల జరుగుతున్న అరెస్టులను ఖండించారు.

నిజామాబాదుజిల్లాలోని మద్దునూరు సమితి ప్రత్యేక తెలంగాణాను బలపరుస్తూ తీర్మానం చేసింది.

హెబియస్ కార్పస్ పిటిషన్ కొట్టివేత

శ్రీ ఆమోన్ డిటెన్షన్‌కు సంబంధించి

హైదరాబాదు, ఏప్రియల్ 8

తెలంగాణా ఎన్. జి. ఓ యూనియన్ నాయకులు శ్రీ కె. ఆర్. ఆమోన్‌ను డిటైన్ చేయడాన్ని సవాలుచేస్తూ ఆయన సతీమణి శ్రీమతి ఆమోన్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు కొనివేసింది.

శాంతి, భద్రతలను కాపాడే ప్రాతిపదికపై ఆయనను డిటైన్ చేశారని, అతనిని డిటైన్ చేయడానికి గల కారణాలను అధికారులు తెలిసినపుడు, కోర్టు జోక్యం చేసుకోవని కోర్టు తెలిపింది.

రాష్ట్ర ప్రభుత్వానికిగాని లేదా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద ఏర్పాటు చేసిన సలహాబోర్డుకుగాని తెలుపుకొనడానికి ఆయనకు స్వేచ్ఛవున్నదని హైకోర్టు తెలియజేసింది.

ప్రదేశ్ కమ్యూనిస్ట్ సమితి కార్యవర్గ సమావేశం

ఏప్రిల్ 14, 15 తేదీల్లో

హైదరాబాదు, ఏప్రిల్ 8

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈనెల 14.15 తేదీలలో హైదరాబాదులో జరుగుతుందని, కసుక సభ్యులందరూ 14 వ తేదీ ఉదయానికి సమావేశానికి హాజరయ్యేలాచూడాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వీరం రాజశేఖరెడ్డి ప్రకటిస్తున్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులనుగురించి చర్చిస్తారు.



జలియన్ వాలాబాగ్ దుర్ఘటన 50 వ వార్షికోత్సవం పురస్కరించుకొని తపాలాశాఖ వెలువరించిన ప్రత్యేక బిళ్ళ

సమ్మెకు ఇదే కారణమని యస్. యస్. పి. సభ్యుల వెల్లడి: సభలో వాగ్యుద్ధం: ఉద్రిక్తత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఢిల్లీ ఆస్పత్రులకు చెందిన డాక్టర్లు ఆరు రోజులుగా జరుపుతున్న సమ్మె గురించి ఈ రోజు లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా జనసంఘ్ సభ్యులకు, యస్. యస్. పి సభ్యులకు మధ్య తరచు తీవ్ర వాగ్యుద్ధం జరగడంతో సభలో పలుదఫాలు ఉద్రిక్తత ఏర్పడింది.

డాక్టర్ల సమ్మెపై మొత్తం గంటసేపు చర్చ జరిగింది. జనసంఘ్ అధిపత్యంలో వున్న ఢిల్లీ మెట్రోపాలిటన్ పాలకులు ఇర్విన్ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్ల బలవంతపు రాజీనామాలకు కారణమని యస్. యస్. పి. సభ్యులు శ్రీయుతులు మధులిమాయే, జార్జి ఫెర్నాండెజ్‌లు అన్నారు. యస్. యస్. పి. సభ్యుల ప్రకటనను జనసంఘ్‌సభ్యులు సవాలుచేస్తూ రాజీనామా చేసిన ఇర్విన్ ఆస్పత్రి డాక్టర్లు అసినీతిపరులని ఆరోపించారు.

దీనికి యస్. యస్. పి. సభ్యులు తీవ్ర అభ్యంతరం చెబుతూ డాక్టర్లు అవినీతిపరులు కారని, ఢిల్లీ పురపాలకులు అవినీతిపరులని కోపంగా అన్నారు.

ఒక దశలో సభలో కేకలు, వాదప్రతివాదాలు ప్రతిధ్వనించి, ఎవరేమి చెప్పిందీ అర్థంకాకుండా పోయింది.

డాక్టర్ల రాజీనామా గురించి దర్యాప్తు జరుగుతుందని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె. డి. షా చెప్పారు. ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ ఆనుమతితో ఈ దర్యాప్తు జరుగుతుందని చెప్పారు.

ఢిల్లీ డాక్టర్ల సమ్మె విషయమై యస్. యస్ పి. సభ్యుడు శ్రీ మధులిమాయే కాల్ ఎటెన్షన్ తీర్మానం ప్రతిపాదిస్తూ, డాక్టర్ల హాస్టల్ వసతిని ఖాళీచేయించడం కర్మాగార్కర్ కమిటీ సిఫారసులను ప్రభుత్వం అమలు జరుపుతుందా? అని ప్రశ్నించారు.

డాక్టర్ల నియమకం షరతులు, వేతనాలు మారాలని ఆయనకోరారు. ఉద్యోగం మానుకోవడానికయితేడాక్టర్లకుఅవకాశం లేదుకాని, కారణం లేకుండా పనినుండి తొలగించే అధికారం ప్రభుత్వానికి వుందని చెప్పారు. ఇటువంటి షరతులు కేవలం అలంకారమైనవని చెప్పారు.

శ్రీ షా జవాబు చెప్తూ కర్మాగార్కర్ కమిటి సిఫారసు చేసినదానికంటేహెచ్చుగా సర్దుబాట్లకు అలవెన్సులు ఇస్తున్నారని అన్నారు. డాక్టర్ల వసతి సౌకర్యాలు అధ్వాన్నంగా వున్నాయన్న పంగతి యదార్థమేనని, కాని మిగతా నగరాలలోకంటే ఢిల్లీలో మెరుగేనని చెప్పారు.

హోస్పుగార్డ్యయేట్‌కోర్సులో చేరే హౌస్ సర్జన్లకే మధులిమాయే చెప్పిన వరతులు వర్తించుతాయని అన్నారు.

డాక్టర్లు సమ్మె విరమించేటట్లు చూసవలసిందిగా సభ్యులకు మంత్రి విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శివారాం కేసరి మాట్లాడుతూ ఒక్కవక్క పేలాది రోగులు ప్రాణాంతకస్థితిలో వుంటే ఈ విధంగా సమ్మెకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఎన్నికల ఏడాదిలో మాత్రమే తీసుకువస్తే అంటే ద్యాలట్ పెట్టెలు వ్యక్తుల పేర్లతో గాక పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తే తాను న్యాయంగా మంత్రి సూచనను అంగీకరించడానికి సిద్ధమేనని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రభృతుల పయనం

ఢిల్లీ సమావేశంలో పాల్గొనేందుకు

హైదరాబాదు, ఏప్రిల్ 8

తెలంగాణా సమస్యపై ఏప్రిల్ 10 న ప్రధాని ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ నుంచి ఢిల్లీ వెళ్ళారు.

మాజీ కేంద్ర మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి, మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి, ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావులు కూడ ఆసమావేశంలో పాల్గొనేందుకు నేడిక్కడనుంచి బయలుదేరి వెళ్ళారు.

ఢిల్లీకి బయలుదేరి వెళ్ళబోయే ముందుగా శ్రీ కొండా లక్ష్మణ్ నివాస గృహంలో శ్రీయుతులు చెన్నారెడ్డి, రామచంద్రారెడ్డి, చొక్కారావులు చర్చలు జరిపారు. ఈచర్చలలో లక్ష్మణ్‌కూడా పాల్గొన్నారు.

అరెస్టులకు మద్రాస్ పౌరహక్కుల సంఘం విమర్శ

తెలంగాణా ఆందోళన కారులను అరెస్టుచేయడం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని మద్రాసు పౌరహక్కుల యూనియన్ ఒక ప్రకటనలో విమర్శించింది.

తెలంగాణా సమస్యను ఆంధ్రప్రదేశ్ కాననసభ నిర్ణయించారని, రెఫరెండం అవసరం లేదని ఆ ప్రకటనలో తెలిపారు.

లోక్‌సభలో పార్టీ ఫిరాయింపులసమస్య

న్యాయమంత్రి సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

పార్లమెంటుకు లేదా కాసనసభలకుగాని ఒక పార్టీ టిక్కెట్టుపైన ఎన్నికైన వ్యక్తి ఫిరాయింపు జరిపితే తన సభ్యత్వాన్ని కోల్పోవడం ద్వారానే రాజకీయ ఫిరాయింపుల సమస్య పరిష్కారమవుతుందని నేటి లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ తెలిపారు.

ఫిరాయింపుదార్లకు యిచ్చిన స్థానాన్ని గుర్తింపు చేయరాదని శ్రీ మధులిమాయే చేసిన సూచనకు మంత్రి సమాధానమిస్తూ ఏ విధంగా అన్నారు.

ఈ సమస్యను ఫిరాయింపుల వికోధక కమిటీతో చర్చించానని.. మధులిమాయేతో తాని విషయంలో అంగీకరించవనని క్రిమినన్ అన్నారు.

పార్లమెంటుకుగాని లేదా కాసనసభలకు గాని పార్టీ టిక్కెట్టుపైన ఎన్నికైన వ్యక్తి ఫిరాయింపుచేస్తే ఆ వ్యక్తి తన సభ్యత్వాన్ని కోల్పోతానేసూచనఅమోదించడానికికమిటీ సమావేశంలో శ్రీమధులిమాయే సిద్ధంగాలేరు. చాల ఆచ్యుచయకరభావాలు గలిగిన శ్రీ మధులిమాయేలాంటి వ్యక్తలిందుకు సిద్ధంగాకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

ఎన్నికల విధానంలో మార్పు తీసుకవస్తే అంటే బ్యాలట్ పెట్టెలు వ్యక్తుల పేర్లతో గాక పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తే తాను న్యాయశాఖామంత్రి సూచనను అంగీకరించడానికి సిద్ధమేనని ఆయన చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా హానికరం

మొగల్‌పురా సభలో శ్రీ కె. యల్. మహేంద్ర ఉద్ఘాటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

తెలంగాణా ప్రజా ఆగ్రహం న్యాయ సమ్మతమైనదీ, అందుకు జరిగే పోరాటం న్యాయసమ్మతమైందీ. అయితే తెలంగాణా ప్రజా సమస్యా పరిష్కారానికి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర డిమాండ్ న్యాయ సమ్మతం కాకపోగా ఇంకాఅనేక సమస్యలను సృష్టిస్తుందని గతరాత్రాంతం మొగల్‌పురాలో ఒకసభలో నగరకమ్యూనిస్టు సమితి కార్యకర్తలు శ్రీ కె. యల్. మహేంద్ర వసంగిస్తూ అన్నారు.

ప్రత్యేక తెలంగాణా డిమాండ్ దేశానికే సమస్యలను సృష్టిస్తూందని ఆయన అన్నారు.

తాషా ప్రయుక్త రాష్ట్రాల సూత్రానికి ఒక పర్యాయం విభజం కలిగి పై తిరిగి రాష్ట్రాల పునర్విభజనకు ఉమ్మడి సూత్రాన్ని రూపొందించడం క్లిష్టతరమవుతున్నదని ఆయన చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం యేర్పడి నంత మాత్రాన తెలంగాణాలో నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదు. కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక విధానాల వలననే నిరుద్యోగసమస్య యేర్పడిందని ఆయన తెలిపాడు

తెలంగాణా సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక తెలంగాణా డిమాండ్ సహాయకారి అవుతుందా? అనే విషయాన్ని తీవ్రంగా పరిశీలించాల్సిందిగా ఆయన తెలం

నిమ్న ధాన్యాల ధిక్కరణ నేడే

ప్రత్యేకతెలంగాణా రాష్ట్రానికి ఆందోళన సాగిస్తున్న తెలంగాణా ప్రజాసమితి రేపు రాష్ట్ర రాజధానిలోనూ, జిల్లాలలోనూ తాలూకా కేంద్రాలలోనూ సత్యాగ్రహ కార్యక్రమాన్ని సాగించవలసున్నది.

ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులను ధిక్కరిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాదులో రాజభవన్, సచివాలయం సమీపాలలోనూ, మరికొన్ని ప్రాంతాలలోనూ సత్యాగ్రహం సాగుతుంది.

నీకిందాబాదులో సత్యాగ్రహాల దళానికి ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ యస్. బి. గిరి నాయకత్వం వహించవలసున్నారు.

8 వేల కరపత్రాల పంపకం

హైదరాబాదునగరం నుండి బయట జిల్లాలకు వెళ్ళే ప్రయాణీకులకు బస్సు స్టాండులో 10 మందితో కూడిన కమ్యూనిస్టు కార్యకర్తల బృందం కరపత్రాలను పంచిపెట్టారు. ఉదయం నాలుగుగంటల నుండి 7గంటలవరకు 8వేల కరపత్రాలను పంచడం జరిగింది.

ఒక కరపత్రం రాష్ట్ర కమ్యూనిస్టు సమితి తీర్మానాన్ని పొందుపరచి ప్రచురించింది. రెండవది నగర యూత్‌లీగ్ వారు విడుదల చేశారు. యువజన సంఘం వారు రాష్ట్ర సమైక్యత, సమగ్రతలను కాపాడటానికి ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. అదేకాక వత్రంలో ప్రస్తుత మంత్రివర్గాన్ని తొలగించాలనికూడా కోరారు.

ద్రాక్ష తోట ధ్వంసం

ప్రత్యేక తెలంగాణావాదులచే

ద్రాక్షతోటల ఉత్పత్తిలో వజ్ర శ్రీవిజయ సంపాదించిన డా॥ రామకోటేశ్వరరావుగారి ముప్పాతిక ఎకరం ద్రాక్షతోటలోని 120 మొక్కలను ప్రత్యేక తెలంగాణా వాదులు మొన్న అర్ధరాత్రి రెండు గంటలకు ధ్వంసం చేశారు.

పై దుర్య వశకము ప్రకారం ముందుగా హెచ్చరిక తీగలను క్రిందివేసి ఈ విధ్వంస కాండ జరిపారు.

ప్రధానికి శ్రీరామబ్రహ్మం లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 8

తెలంగాణా సర్వీసులకు సంబంధించిన సమస్యల పరిష్కారంతో ప్రధాని జోక్యాన్ని కోరుతూ, తెలంగాణా సర్వీసెస్ అసోసియేషన్, యూనియన్ల సంయుక్త సమితి కన్వీనర్ శ్రీ పి. రామబ్రహ్మం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి లేఖ రాశాడు.

అంధ్రప్రదేశ్ అవతరణలో సంభవించిపు పరిణామ వ్యవహారించిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించరాదని ఆయన అన్నాడు.

ముల్కీ నిబంధనలను పునరుద్ధరించాలని ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని, 1947 పే కమిషన్ ప్రాతిపదికపై వేతనాలు పెంచాలని డిమాండుచేస్తూ ఏప్రిల్ 15 వతేదీ నుంచి ఉద్యోగులు సమ్మె చేయనున్నారని ఆయన తెలియజేశారు.

తీర నౌకాయానం పట్ల నిర్లక్ష్యం

లోక్‌సభ అంచనాల కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

భారత దేశంతో అనేక సంవత్సరాలుగా తీరప్రాంత నౌకాయాన అభివృద్ధిపట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని అంచనాల కమిటీ తన నివేదికలో విచారాన్ని వ్యక్తం చేసింది.

అంచనాల కమిటీ 73 వ నివేదికను కమిటీ అధ్యక్షులు శ్రీ పి. వెంకట సుబ్బయ్య నేడు లోక్ సభకు సమర్పించారు.

బొగ్గు, ఉప్పు, సిమెంటు, ఆహారధాన్యాలు లాంటి సరకుల రవాణాకు మాత్రమేగాక దేశ రక్షణకు అనుగుణంగానూ కోస్తా ప్రాంత నౌకాయానాన్ని అభివృద్ధిచేయాల్సిన అవశ్యకత ఉన్నదని ఆ నివేదికలో నొక్కిచెప్పారు.

యుద్ధం, వరదలు, కరువుల లాంటి సమయాలలో రక్షణకు అనువైన సరీతిలోనూ, పొరుగు దేశాలతో ఎక్కువ మోతాదులో రవాణా అభివృద్ధికి తీరనౌకాయానాన్ని అభివృద్ధిచేయాల్సిన అవశ్యకతవున్నదని తెలిపాము.

కేంద్ర సంక్లేమబోర్డు కొత్త సభ్యులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

కేంద్ర సంక్షేమ సంస్థలో సభ్యులుగా లోక్‌సభ సభ్యులు శ్రీమతి సుశీల గోపాలన్, శ్రీమతి సుచా. వి. రెడ్డిను లోక్‌సభస్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నామినేట్ చేశారు. వీరు ఏప్రిల్ 1 నుండి సభ్యులుగా వుంటారు.

ప్లెబిసైట్ ప్రంటుకు రాజకీయ గుర్తింపు

కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

జమ్ము కాశ్మీర్‌లోని ప్లెబిసైట్ ప్రంటు రాజకీయపార్టీగా గుర్తింపునని ఎన్నికల సంఘానికి దరఖాస్తుచేయలేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోక్‌సభకు చెప్పారు.

కాశ్మీర్ ఉప ఎన్నికలను వాయిదా వేయమని ప్లెబిసైట్ ప్రంటు కోరింది. దానివల్ల తమకు ఎన్నికలలో పాల్గొనే అవకాశముంటుందని ఎన్నికల కమిషన్‌కు వారు సూచించారని శ్రీ శివారావ్ దేశముఖ్‌కు సమాధానంగా ఆయన చెప్పారు.

ఎన్నికలకు ముందు రెండేళ్ళ ప్రజలలో కవి చేసేనేగాని ఏ రాజకీయ పార్టీయైనా గుర్తింప బడుతుంది. అయితే ప్లెబిసైట్ ప్రంటు రాజకీయ పార్టీ కానందువల్ల దానిని గుర్తించే సమస్య లేదని ఆయన చెప్పారు.

సోమగూడెంబొగ్గుగనులలో లాకౌట్

సింగరేణి మేనేజిమెంట్‌చే

వెల్లంపల్లి, ఏప్రిల్ 8

సోమగూడెం బొగ్గుగనులలో సింగరేణి మేనేజిమెంటు ఏప్రిల్ 9 వ తేదీన లాకౌటు ప్రకటించింది.

ట్రామర్లను కార్మికులు మామూలు షిప్పులలో అనుమతించడానికి సింగరేణి మేనేజిమెంటు తిరస్కరించింది.

మేనేజిమెంటు వైఖరికి విరసనగా ఏప్రిల్ 8 వ తేదీనుంచి సోమగూడెం గనుల మేనేజిమెంటు కార్యాలయం ఎదుట కార్మికులు దఫాలవారీ నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

నిరుద్యోగ వ్యతిరేక 'జాతా'

సుధాకరరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

అఖిలభారత విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సుధాకర్‌రెడ్డి క్రింది ప్రకటన గావించాడు:

అఖిలభారత విద్యార్థి సంఘం నిరుద్యోగ సమస్యకు వ్యతిరేకంగా చేయదలచిన 'జాతా' ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 16వ తారీకున మొదలవుతుంది. ప్రస్తుతపరిస్థితులవల్ల తెలంగాణాలో ఈ కార్యక్రమం నిరవేయడుదీంది. తెలంగాణాలోని విద్యార్థి నాయకులందరు తెలంగాణా సమస్యలో పాల్గొంటున్నందువల్ల ప్రస్తుతం అక్కడ 'జాతా' జరపటంఅసాధ్యం. తెలంగాణాకు ప్రత్యేకింపబడిన రోజులలో తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో యాత్ర జరుపుటకు నిశ్చయించాం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ జాత జయప్రద మొనర్చవలసిందిగా విద్యార్థులకు, యువకులకు శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశాడు.

1966-67 లో ఖాదీ ఎగుమతులు లేవు

కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

1966-67 లో ఏ విధమైన ఖాదీవస్త్రములు ఎగుమతి చేయబడలేదని వాణిజ్యమంత్రిత్వశాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్ అలీఅహమ్మద్ నేడు లోక్‌సభలో వ్రాతపూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఇంతకుముందు నాలుగు సంవత్సరాల్లోను 1962-63 నుండి 1965-66 వరకు వరుసగా ప్రతిసంవత్సరం రు. 2.04 లక్షలు, రు. 0.17 లక్షలు, రు. 0.98 లక్షలు, రు. 0.09 లక్షలు ఖాదీ వస్త్రములు ఎగుమతి అయ్యాయి.

ఎన్నికలకు 2 నెలల ముందు మంత్రుల రాజీనామాకు తిరస్కృతి

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో న్యాయశాఖా మంత్రి ప్రకటన: అరగంటసేపు గందరగోళం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

సాధారణ ఎన్నికలకు రెండు నెలలు ముందుగా మంత్రులు రాజీనామా చెయ్యాలి. ఎన్నికల్లో పోటీచేసేరాజకీయ పార్టీలు నమోదుచేసుకోవాలన్న ప్రతిపాదనపై నేడు లోక్‌సభలో ఒక అర్ధగంటసేపు పెద్ద గందరగోళం జరిగింది. ఈ ప్రతిపాదనను న్యాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ తిరస్కరించారు.

ఎన్నికలముందు మంత్రులు రాజీనామా సంప్రదిస్తుందా అన్న కాంగ్రెస్ సభ్యుడు విషయమై ప్రభుత్వం ప్రతిపక్ష సభ్యులతో శ్రీ ఎన్.ఎ.ని. నాయుడు ప్రశ్నకు వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యుడు బిగ్గరగా తమ విరసనను తెలియజేశారు.

కేరళ రాష్ట్రంలో ఒక ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతి విచ్చినందుకుగాను బిర్లాల దగ్గరనుండి కేరళ ప్రభుత్వం లంచంతీసుకుందా అనిహూడా ఆయన ప్రశ్నించాడు.

సభకు సంబంధించని బాహ్య విషయాల ప్రస్తక్తి తీసుకురావద్దని డిప్యూటీ స్పీకరు శ్రీ భాడిల్కర్, శ్రీనాయుడును ఒక మూర హెచ్చరిస్తూండగానే సభలో గంద్రగోళం ప్రారంభమైంది.

హైనెస్సు విచ్చేయుటకు అందాలు తినుకుగిన యీ కాంగ్రెస్ సభ్యులు అదే నేరాన్ని యితరులపై ఆరోపిస్తున్నారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి కె. వాసుదేవన్‌నాయర్ విమర్శించి, శ్రీ నాయుడు ఆరోపణలను అధ్యక్షుని అనుమతింపవద్దాని ఖండించాడు.

మంత్రుల రాజీనామా విషయమై జరుగుతున్న చర్చలో హైనెస్సులవంటి సమస్యలను శ్రీ నాయుడు చొప్పించి యుద్ధవలసింది కాదనికూడా శ్రీ భాడిల్కర్ అన్నాడు.

భారత రాజ్యాంగంలోని 74 వ నిబంధన

[మిగతా 2 వ పేజీలో]

వియత్నాం నుండి

వైదొలగడానికి అమెరికా షరతు

అమెరికా విదేశాంగమంత్రి ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 7

వియత్నాం నుండి అమెరికా తన సైన్యాలను ఏ సమయంలోనైనా ఉపసంహరించడానికి సిద్ధంగా వుందనీ. అయితే ఉత్తర వియత్నాం కూడా తన సైన్యాలను ఉపసంహరించాలనీ అమెరికా విదేశాంగ మంత్రి విలియంరోజర్స్ నేడిక్కడ చెప్పారు.

వియత్నాంలో శాంతి వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఉత్తర వియత్నాం తగినంత సైనిక బలాన్ని ఉపసంహరించుకోవాలని రోజర్స్ అన్న

ప్రత్యేక తెలంగాణా వీర్వాటు హానికరం

నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు విద్యార్థుల ప్రకటన

వర్ల్గొండ, ఏప్రిల్ 8

ప్రత్యేక తెలంగాణా, రాష్ట్రి ప్రయోజనాలకే ప్రమాదకరమని, దీనినికోరే విద్యార్థుల వెనుక కాంగ్రెస్‌పార్టీలోని కొన్ని స్వార్థపరవర్గాల ఆదృశ్య హస్తముందని తెలియజేస్తూ ఆంధ్ర సమైక్యతను కోరుతూ నల్గొండ జిల్లాకు జెందిన కొందరు విద్యార్థులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

అందులో యిలా వుంది.

కొన్ని స్వార్థపర వర్గాల ముందున్న విద్యార్థులకు తూస్నాములు ఇమీందారులు. దోచుకోవడం ఎనలేని ధనం పెరజల్లి. ప్రత్యేక తెలంగాణా ఆందోళనను లేవదీసి అరాచకం సృష్టించడానికి పూనుకున్నారు.

తెలంగాణా ఏస్. జి. ఓ. ర, ఉపాధ్యాయం న్యాయమైన కోర్కెలను మేంపూర్తిగా బలపరుస్తున్నాం.

తెలంగాణాలో ఉద్యోగవిరోధితులు, ప్రమోషన్లు నందర్భాల్లో ఉల్లంఘించిన రూలనలపై ఉన్న శాఖాకార కమీషన్‌ద్వారా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వ ఉద్యోగులు, పాలకులు రాష్ట్రాభివృద్ధికి సేవచేయటానికా లేక తెలంగాణా ప్రజలపై పెత్తనం చేసేందుకా అనిప్రత్యేక తెలంగాణాకోరే పెద్ద మనుషులను సూటిగా ప్రశ్నిస్తున్నాం.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు హెచ్చరిక

1956 లో విశాలాంధ్ర ఏర్పడిన నందర్భంలో జరిగిన పెద్దమనుషుల ఒప్పందాన్ని పాలకులు అమలుచర్యకపోవటం, ప్రత్యేక తెలంగాణా వేర్పాటు ధోరణికి దారితీసిందని పాలకులు గ్రహించాల్సి వుంది. 1969 జనవరిన అఖిలపక్ష సమావేశం చేసిన నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడివుండాలి.

సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వం సాధికారమైన ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో తెలంగాణా వారికి కల్పించిన రక్షణలు కొనసాగించడానికి పీలుగా రాజ్యాంగం పట్టభద్రత్వా అవసరమైన చర్యలు తీసుకోవాల్సి వుంది. లేదంటే కాలం గడిచే కొలదీ తెలంగాణా విషమ పరిణామాలకు దారితీయగలదని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాం.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ యిబ్బందులను గ్రహించి రాష్ట్ర ప్రభుత్వ కోర్కెలను కాలహేపం చేయక తక్షణం రాజ్యాంగాన్ని సవరించి, తెలంగాణా కిచ్చిన హామీలను అమలు జరిగేట్లు చూడాలి. అని నల్గొండజిల్లా విద్యార్థి బృందం తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటన చేసినవారిలో శ్రీయుతులు వి. సోమశంకరరావు, కె. పాండురంగారావు, కె విద్యాసాగర్‌రావు, వి. జనార్దనరావు, జె. భీమయ్య, కె రామారావు, వి. యుగంధర్‌రావు, ఇ. లక్ష్మయ్య, టి. వెంకటేశం, సి. సత్యనారాయణ, జి. రామవరెడ్డి, మహమ్మద్ ఖాజా అలీ, ఎం. సుధాస్, పి. వెంకటనారాయణ, కె. మోహన్ రెడ్డి, జి. భిక్షపయ్యలున్నారు.

మద్యపాననిషేధాన్ని అమలు పరిస్తే రు.60 కోట్ల నష్టం

బెంగళూరు, ఏప్రిల్ 7

ఎ. ఐ. సి. సి తీర్మానం ప్రకారం మైసూరు రాష్ట్రమంతటా 7 సంవత్సరాలు మద్యనిషేపపు కార్యక్రమాన్ని అమలు పరిస్తే దాదాపు రు. 80 కోట్లు రాష్ట్ర రెవెన్యూలో నష్టం వస్తుందని మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే నేడు శాసనసభలో తెలియజేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ సిద్దయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో 1967-68 లో మద్యనిషేపాన్ని పకటించడంవలన ఎక్సైజ్ రెవెన్యూద్వారా రు. 7.11 కోట్లు వచ్చాయని మంత్రి అన్నారు. 1968 ఏప్రిల్‌నుండి 1968 డిసెంబర్ వరకు మద్యనిషేదం ఎత్తి వేయటం వలన ఆదాయం రు. 10 కోట్లకు పెరిగిందని ఆయన అన్నారు.

గాంధీ శతజయంతి సంవత్సర నందర్భంగా రాష్ట్రమంతటా మద్యపాననిషేధాన్ని అమలు పరిచటం జరుగుతుందని ప్రభుత్వం హామీ యిచ్చాలనే సభ్యుని కోర్కెకు బిన్నంగా మంత్రి సమాధాన మిచ్చారు. ప్రస్తుత పరిస్థితిలో అటువంటి హామీ యివ్వటం సాధ్యంకాదని శ్రీ రామకృష్ణా అన్నారు.

రుబ్బు చెల్లిస్తేనే మందులు లభ్యం

రామచంద్రపురం ఆస్పత్రి సిబ్బంది సమాధానాల తీరు

రామచంద్రపురం, ఏప్రిల్ 8

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురం దర్మాస్పత్రికి, విచికిత్సకు కరచి ఎవరైనా వెళ్ళితే మందులు లేవనీ, అందుకు కారణం ప్రభుత్వం తమకు కేటాయించింది. చాలా తక్కువనీ ఆ ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు.

ఒకవ్యక్తి ఆలా వివరిస్తూనే తక్కువ కాటుకు గురయిన వ్యక్తివారు రు. 25 లేక రు. 30 చెప్పుకున్నట్లయితే ఇంజక్షన్లు మందులు యిస్తాం. లేకపోతేలేదని వారినిక్కచ్చిగా చెవుతున్నారు.

కనుక ఈ విషయమై ప్రభుత్వం శ్రద్ధతో విచారించి తగిన వైద్య సౌకర్యం కల్పించి దాన్నిసదిగా స్థానిక పేద ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

దొంగల్ని పట్టుటకు పోలీసులకు లంచం

అయినా విచారణ శూన్యం

వరంగల్ ఏప్రిల్ 8

వరంగల్ జిల్లా కాజీపేట - తుమకుల సోమారం గ్రామంలో దొంగల బెదద ఎక్కువగా వుంది. మార్చి 16 న రాత్రి శ్రీ గూడూరు రామచంద్ర ఇంటిలో దొంగలు పడ్డారు. అదేరాత్రి ఎగదొయ్యి రాములు ఇంట్లోకూడా దొంగలు పడి 40 తులాలు వెండి-ఇతర వస్తువులు దోచుకు పోయారు.

శ్రీ వందా లింగయ్య ఇంటిలో కూడా రు. 50/- విలువగల వస్తువులు పోయాయి. ఈ విషయమై మార్చి17వతారీకునే పోలీసు పటేలుకు రిపోర్టు ఇవ్వటం జరిగింది. ఈ కేసులు విచారించుటకు పోలీసువారు వస్తారని కూడా తెలియచేసినప్పటినిది ఇందు నిమిత్తమై రు 30 కూడ తీసుకున్నాడు.

కాని ఇంతవరకు ఎలాంటి విచారణ జరుపబడలేదు.

జపాన్ కు

10 కోట్ల టన్నుల ముడి ఇనుము ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

దీర్ఘకాల ప్రాతిపదికపై 10కోట్ల టన్నుల ముడి ఇనుమును జపాన్‌కు భారతదేశం ఎగుమతి చేయనున్నది.

వచ్చేవారం టోక్యోలో ఈ విషయంపై చర్చలు జరుగుతాయి.

ఖనిజాల, లోహాల వ్యాపార కార్పొరేషన్ చైర్మన్ ఆర్. బార్ ఈ విషయాన్నియిక్కడ ప్రత్యేక విలేకరులకి చెప్పారు.

బైలదిల్లా బ్లాక్ మూడ దాయతీ గనుల నుండి ప్రధానంగా వరదీప్ రేవు ద్వారా యీ సరఫరా జరుగుతుందని అన్నారు.

ఈ వారాంతంలో భారత ప్రతినిధివర్గం శ్రీ బార్ నాయకత్వాన టోక్యో వెళ్ళనున్నది. ఏప్రిల్ 14న చర్చలు ప్రారంభం అవుతాయి

ఆంధ్రప్రదేశ్ ఐ.టి.ఐ సదస్సు

విజయవాడ, ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్ ఐ. టి. ఐ. సదస్సు ఈ నెల 13 వ తేదీన వాయిదా లేకుండా పటమట సర్వోత్తమ భవన్‌లో జరుగనుందని ఆంధ్రప్రదేశ్ ఐ. టి. ఐ. కన్వెన్షన్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీవి. రామనాధబాబు, శ్రీ ఎ.విజేకానందలు ఐ. టి. ఐ. వ్రతినిధులకు తెలియజేయు చున్నారు.

పెద్దాపురం వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

కిరోసిన్ బ్లాక్ మార్కెట్టు

పెద్దాపురం, ఏప్రియల్ 8

పెద్దాపురంలో కిరసనాయిలు, కాయ 15 రు. 1 చొప్పున బ్లాక్‌మార్కెట్లో అమ్ముతున్నారు. ఆరీ పరిగా లభించటలేదు. కిరసనాయిలు హోల్‌సేల్‌డీలరు శ్రీ దుర్గా వెంకటేశ్వర్లుమాత్రం సీరింగురేటు "లీటరు 13 0-54 పైసలు అమ్ముతున్నారు. క్యూలో గంటలకొలది నిలబడివుంటేగాని దొరుకుట లేదు. కూలివని చేసుకొని జీవించే ప్రజలు, చాలా యిబ్బంది పడుచున్నారు. ప్రభుత్వం వెంటనే కల్పించుకొని తక్కువ ధరకు కిరోసిన్‌ను అమ్మించే ఏర్పాటు చేయాలని వలసినదిగా ప్రజలు కోరుచున్నారు.

రేషన్ షాపుల్లో బియ్యం కొరత

పెద్దాపురంలో 17 రైస్ డిపోలువున్నా బియ్యం సక్రమంగా సరఫరా జరుగక, పేద ప్రజలు బ్లాక్ మార్కెట్టులో కిలో 1కి 1-20 రూ॥ చొప్పున కొనలేక నస్తులు పుటుంన్నారు.

ఈ డిపోలకు, బియ్యం కోటా అమలాపురం తాలూకా, రాజోలు తాలూకా, వగైరా చోట్లవున్న రైస్ మిల్లులకు పేస్తున్నారు. అక్కడ నుండి పెద్దాపురం తెచ్చుకొనుటకు, డీలర్లు చాలా ఇబ్బంది పడటమేకాక ట్రాన్సు పోర్టు చార్జీలు కూడా చాలా ఎక్కువ అగు చున్నవి. అచార్జీలు కొనుగోలుదారుపైవేసి అమ్ముచున్నాడు. ఈ చార్జీలు-ఓక్కొక్కసారి క్వింటాలుకు 2. 3 రూపాయలుకూడా అవను మగా పడుతున్నాయి.

జిల్లా కలెక్టరు యీకముందు జిల్లాలోవున్న రైస్‌మిల్లుల నుండి బియ్యం దగ్గరలోవున్న రైస్ డీలర్లకు కోటా వేయించిన ఎడల ఆలస్యం లేకుండా సరుకు తెచ్చి ప్రజలకు అందుబాటుగా నప్లయి చేయుటకు వీలగునని డీలర్లు కోరుచున్నారు.

దివిలిలో కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం

పెద్దాపురం పంచాయితీ నమితిలోని దివిలి గ్రామంలో మార్చి 28 నుండి 30 వరకు మూరు దినముల పాటు జరుపబడిన కుటుంబ నియంత్రణ శిక్షణా శిబిరంలో 35 మంది శిక్షణ పొందారు. శిబిర ప్రారంభం నమితి అధ్యక్షులగు శ్రీ వంతు రాజారావుచే జరుపబడింది.

శిక్షణ పొందినవారందరికీ నమితి ఉపాధ్యక్షులు శ్రీ తుమ్మలవల్లి రామకృష్ణ యోగ్యతా పత్రము లిచ్చారు.

సమితి అన్ని గ్రామాల్లో పన్నుల వసూళ్ళు పూర్తి

పెద్దాపురం పంచాయితీ సమితిలోని అన్ని గ్రామపంచాయితీలలోను మార్చికి నూటయాభై పన్నుల వసూళ్ళు ఫిబ్రవరి నెలాఖరికే పూర్తి అయినట్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు తెలియ జేస్తున్నారు.

సారాబట్టీదార్లకు కఠిన జైలు శిక్షలు

1968 నంగి చివరిలో ప్రోహిబిషన్ అక్టు నవరణ అయినప్పటినుండి, పెద్దాపురం తాలూకాలో కట్టమూరు, పావుర్లాం, బూరుగు పూడి వేగుపాలెం, పెద్దిపాలెంతలకొనను, ఎర్రవరం, గ్రామాధులలో, పెద్దాపురం, అనిస్టెంటు ప్రోహిబిషన్ ఆఫీసరు శ్రీ తాగర్ల మూడి వెంకటనుబ్బారావు నాయకత్వాన పెద్దాపురం ప్రోహిబిషను డిపార్టుమెంటు వారు దాడిచేసి 10 సారాబట్టి కేసులు పెట్టారు.

నేరస్తులకు, పెద్దాపురం మున్సిప్ మెజిస్ట్రేట్లు, శ్రీ వై. యల్. నరసింహం, 20 నంవత్సరములు కఠిన కైదు కిడుదించిన నారు. నారావృత్తి కేంద్రములపై యింకానూ దాడులుజరుగు చున్నవి.

కమ్యూనిస్టుపార్టీ శాఖా సమావేశాలు

వరంగల్ తాలూకాలో

వరంగల్, ఏప్రిల్ 8

వరంగల్ తాలూకా తుమకుల సోమారం గ్రామ కమ్యూనిస్టు శాఖా సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ టి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నమితి సభ్యుడు శ్రీ ఏ టూక్యా సమావేశానికి హాజరయ్యారు.

ఏప్రిల్ 15 లోగా రాష్ట్ర కమ్యూనిస్టు నమితి డిమాండ్లను అమలు జరపకపోతే ప్రత్యక్ష చర్యలకు – పార్టీ విస్తరణాసారం తలపడాలని,పార్టీ సభ్యత్వం-సానుభూతి పరులు ప్రజలు ఇందులో పాల్గొనాలని ఒక తీర్మానంలో కోరారు.

గౌచర్ల గ్రామశాఖ

వరంగల్ తాలూకా గౌచర్ల గ్రామ కమ్యూనిస్టుశాఖా సమావేశం శ్రీ ఎల్లయ్య కట్టయ్య అధ్యక్షతన గతనెల 29 న జరిగింది. సమావేశంలో శ్రీ ఏ. టూక్యా పాల్గొన్నాడు.

ఆంధ్ర తెలంగాణా సమైక్యతకావాలని తీర్మానం చేశారు.

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక సారాంశం

(శేష పేజీ తరువాయి)

కర్తవ్యం. సరిగ్గా ఈ కారణంవలనే దేశాల సహాయంతో అమెరికా దుర్మార్గపు దాడులపై శీఘ్రమైన దెబ్బలు కొట్టాడు, రిట్ చివరకు కాంతి సంవత్సరాలకు రాకి తన్ను వరిస్థితి కల్పించాడు. నిక్సిమా సియో ఒక రాజకీయ పరిష్కారం కోసం మేము పట్టుబడుతున్నాము. ఈ విషయమై బారత శ్రద్ధాళువంత శీఘ్రానాన్ని అమలుపరచాలని కోరుతున్నాము. నాటోకూటమిని రద్దుచేయాలనీ, యూరప్‌లో సమిష్టి భద్రతా విధానాన్ని ప్రవేశపెట్టాలనీ కోరుతున్నాము.

రెండవ ప్రపంచ యుద్ధవర్యవసానాలను తిరగదోడాలని. ఆర్థ్యాటు చాలను చేపట్టాలని తీరకులు చేస్తున్న పశ్చిమ జర్మనీ యుద్ధ ప్రతీకార వాదులను ఆరికట్టాలనీ కోరుతున్నాము.

ఉభయదేశాల ప్రజల బాంధవ ప్రకారం ఫ్రాన్స్ - సోవియట్ యూనియన్ మధ్య మరింత దృఢమైన్ మైత్రి, సహకారం ఏర్పడటమే కాక ఉభయదేశాల శాంతి భద్రతల ప్రపంచ నాల దృష్ట్యా కూడా ఇటువంటి మైత్రి సహకారాలు అవసరం.

కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతావశ్యకత

ఈనాడు సామ్రాజ్యవాదులవలన ఏర్పడిన ప్రపంచ దృష్ట్యా, సామ్రాజ్యవాద వ్యతిరేక కర్తవ్యాన్ని సమీక్షించడం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం సమైక్యం గావడం అవసరం. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 50 వ వార్షికోత్సవం సందర్భంగా అనేక తరాల విప్లవవాదులకు నిర్మించిన శ్రామిక వర్గ అంతర్జాతీయతకోస్కు తనమైన సంప్రదాయాలను ముందుకు తీసుకుపోవాలని తిరిగి మనకు ఉద్బోధం చేస్తున్నది.

1920 లో ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ నిర్మాతలలో ఒకరైన మార్సెల్ కాషిన్ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ రెండవ కాంగ్రెసుకు ప్రతినిధిగా వెళ్ళారు. లెనిన్‌ను కలుసుకున్నాడు. సంభాషణలు సాగించాడు. మార్సిల్ రోలే తదితర ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకులలో కలిసి నేనుగూడా 1935 లో కామింటర్న్ 7 వ కాంగ్రెసుకు హాజరయ్యాము. ఆనాడు ఫ్రాన్స్‌లో ఫాసిజానికి వ్యతిరేకంగా పాప్యులర్ ఫ్రంట్ స్థానానకు. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ చేసిన కృషిని ఈ మహాసభ ఎంతగానో ఉగ్గడించింది.

ఉమ్మడి శత్రువుపై పోరాటం

ఈనాడు ప్రపంచంలోని వివిధ కమ్యూనిస్టుపార్టీల మధ్య ఏకాభిప్రాయ భేదాలు ఉన్నాయి. అయితే సామ్రాజ్యవాది ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా మన మహాసభ్యత్వ ఐక్యతకు సాధనకు మనకు చేయు వలసిన ఉన్న ఉమ్మడి పోరాటానికి ఈ తీర్మానాభిప్రాయాలు అడ్డు రావాలేదు.

సమానత్వం, స్వాతంత్ర్యం ప్రాతిపదిక లపై సోదర కమ్యూనిస్టు పార్టీలతో, సోవియట్ పార్టీతో చేయా చేయా కలిపి ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ తనది అని చేసింది. ఇకముందు చేస్తుంది కూడా.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిజం, సోవియట్ యూనియన్ పోరాటంలో సోవియట్ యూనియన్ అంతర్జాతీయంగా నిర్ణాయక పాత్ర

ఎన్నటికప్పుడు సమస్యలను తీసుకురావడం జరుగుచున్నది. వినతి పత్రాలకు,సామ్యవాదాలకు విలువ లేని పరిస్థితి కాళలలో నెలకొనడం దురదృష్టకరం.

మంత్రివర్యులు శ్రీయుతులు నెన్నెల నర్సింహ్మారెడ్డి, నర్సయ్యగౌడ్ మొదలు నేటి మంత్రివర్యులు శ్రీ శేష రామస్వామిగారి వరకు, సమస్యల పరిష్కారానికి సత్వరచర్యలు నైకొనవలసిన వని, ఉజ్వలభవిష్యత్తు ఏర్పడిగలదని ప్రతికూలపరిస్థితులు మొదలు ప్రారంభోన్యాసాలవరకు ఎట్టి ఒదుదుదుపులు లేకుండా చేస్తూనేవున్నాము. ప్రజాకాంక్షలు గడిచినవేగాని పాటించినహామీ ఏదీకలిగుండా పోయింది.

గ్రామస్థాయిలో కార్యకర్తలను ప్రతి పెట్టి వాకిటికి ఉపయోగించుకొనుటకే అధికారులు అనధికారులు అలవాటుపడ్డారుగాని, వారి అత్యున్నతికి ఏఒక్కరూ తోడ్పడకపోవడం విచారకరం.

ఇన్ని సంవత్సరాలుగా వీరి సమస్యల పరిష్కారమ ప్రభుత్వం గుర్తించక, అధికారుల చిత్తమొచ్చినట్లుచేస్తూ అతి తేలిగా తోసి వుచ్చటం జరుగుతున్నది.

ఈ మొండి వైఖరి మూలంగా ప్రతి కార్యకర్తలో నైరాశ్యం ఏర్పడి ఆందోళన చెలరేగుతున్నది. ప్రదానంగా ప్రమోషన్ అవకాశాలు, సర్వీసు నిబంధనలు, వేతనాల విషయంలో ఎంతో అన్యాయం జరిగింది.

ఆందోళన ద్వారానే సమస్యల పరిష్కారమా ?

కార్యకర్తలు ఓరిమిని పరిక్షించటానికి వని ఒకగుకుండా యింకా మాటలు చెప్పి దాటివేయటానికి ప్రయత్నిస్తే ప్రమాదకరం. న్యాయ నమ్మతమైన కోర్కెల పరిష్కారానికి ఉన్నతాధికారులు పూనుకోవడం శ్రేయస్కరం.

డిసెంబరులోవంచాయితీరాజ్ కమిషనర్‌కు నమర్పించిన వినతి పత్రంలోని 10 అంశాలు ఎంతో తక్కువ కాలంలో పరిష్కరించాలి. శ్రీ ఐ. జె వాయిదా గారిచ్చిన హామీల మేరకు సంపూర్ణ నేటివరకు కట్టుబడి వుండకపోగా, వారి సూచన మేరకు ఎంతోకాలం పట్టేటట్లు కాగితాలు తయారుచేస్తున్న కృషిని గమనించాలి.

ఇక తాత్సారం కాకుండా సమస్యల పరిష్కరించకపోయినచో త్వరలో ఏ మహా సభో కానున్న రాష్ట్ర కార్యవర్గం శీఘ్రమైన నిర్ణయాలు తీసుకోంటుంది.

గ్రామ సేవకుల, సేవికల ఇక్కట్లు

మంత్రుల హామీలు బుట్టదాఖలు : ఆందోళనకు సిద్ధంకమ్మని ప్రదేశ్ సంఘ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

జాతీయస్థాయిలో పలు సమస్యల పరిష్కారానికై "మే" నెల మొదటి వారంలో అఖిలభారత సమాఖ్య ఢిల్లీలో సమావేశమై వివిధ రాష్ట్రాలలో ఉన్నన మౌతున్న సమస్యలను 2 రోజులపాటు చర్చించి పార్లమెంటు భవనం వద్దకు ప్రదర్శనగా వెళ్ళి కమ్యూనిటీ డెవలెప్‌మెంట్ మంత్రికి నివేదించగలరని తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ గ్రామస్థాయీ కార్యకర్తల, గ్రామసేవికలసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు క్రింది ప్రకటన చేశారు.

ప్లానింగ్ వంచాయితీరాజ్ శాఖల వివరణ త్వాత సమస్యలు ఉత్పన్నమౌతున్నవేగాని, పర్యవరంగా పరిష్కారం కావరంలేదు. విసికరణ తర్వాత గ్రామస్థాయీ కార్యకర్తలు ఆసారమైన నష్టాన్ని ఎదుర్కొనవలసివచ్చినది. మొట్టమొదటిది వ్యవసాయంకోస్సు అభ్యసిస్తున్న తీరభర్తమాత్రం నిలిపివేయుట. నెల టన్ గ్రేడ్ విలిపి పేయుట మొదలుగా గల నర్వీసుకు సంబంధించిన సమస్యలపై లోగడయిచ్చిన ఉత్తర్వులను విడద్దంగా అమలు జరపటం, పదోన్నతి కల్పించడం, ఇంక్రిమెంటు మంజూరు చేయటం, ఇతర సౌకర్యాలు కల్పించడం, ఇవన్నీ ఇంకా అమలుకు నోచుకోలేదు.

ఆదనపు పౌకర్యాలు కల్పించడానికి బదులుగా ఉన్న పౌకర్యాలను తొలగించటం జేపడాయకం రాము. నర్వీసు భాయసరకుండా రిజైన్ ఆయ్యే మర్యాదయావ ధ్యానత దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో వని చేస్తున్న గ్రామస్థాయీ కార్యకర్తల, గ్రామసేవికలకే వున్నదయటలో ఆతిశయోక్తి లేదేమో.

ప్రశాంత వాతావరణంలో నడవ్వుడువిర్వహిస్తూ, నివేదికలు సమర్పిస్తూ, సమస్యలు, మంత్రులు, మరియు అధికారుల దృష్టికి కొనివ్యవరిలో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తనమంత్రివర్గ పొర్టుపోలియోను మార్చింది. రంగులు రసాయనాశాఖకు మంత్రిగా వున్న రఘురామయ్యగారిని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మరి కొన్ని శాఖలు కేటాయించింది. రసాయనాల శాఖను మరొకరికి కేటాయించింది. దీనితో రఘురామయ్యగారు యిచ్చిన 3 టన్నుల హైడ్రోస్ పర్మిట్‌కు తమవద్ద స్టాకులేదనిఫ్యాక్టరీ యజమానులు పర్మిట్ తిప్పి పేశారని తెలుస్తున్నది. మంత్రిగారి పర్మిట్ చిత్తుకాగితానికిచ్చిన పాటి విలువకూడా లేకుండా పోయింది. పై సంఘటన మిల్లు యజమానులు రంగులు గుర్త వ్యాపారులు ప్రభుత్వం ఉత్తర్వులనుకూడా ఏవిధంగా భాతరుచేయ బలేదు తెలియజేస్తుంది.

సహాయచర్యలు

ప్రభుత్వం ఈసర్మిశమఅభివృద్ధి చెందడానికి చేస్తున్నానని చెబుతున్న సహాయం మాటల్లో తప్ప చేతల్లో ఆతిశయోక్తిగా చేనేత పరిశ్రమకుగాని చేనేత కార్మికులకు గాని ఏ విధంగాను ఉపయోగపడటంలేదు. రంగులు, రసాయనాలు, నూలు ధరల పెరుగుదల ప్రభావంచేనేత కార్మికునికూలి మీదపడి కార్మికులను కృంగదీస్తున్నది. చేనేత పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది కార్మికుల భవిష్యత్తు మిల్లు యజమానులు, రంగుల గుర్త వ్యాపారుల చేతుల్లో పెట్టి పరిశ్రమకు సహాయపడుతున్నామని చెప్పడంకంటె బూటకం మరొకటిలేదు.

ప్రభుత్వం వెంటనే చేనేత పరిశ్రమ సహకార రంగానికి, సహకారేతర రంగానికి కావలసిన రంగులు,రసాయనాలు సరైన ధరలకు విర్ణయించి సక్రమంగా అందేట్లు ప్రయత్నించాలి. రంగులు రసాయనాల తరలింపుకుగాను, అవి దొరకనందువల్ల కలుగుచున్న యిబ్బందులను మంత్రిగారికి విన్నించుకొనగా, అమన మాట్లడి వీరయ్య కోసినీయేషను వారికి మూడు టన్నుల హైడ్రోస్‌కోటాపర్మిట్ ఆర్డరుయిచ్చారు. సెక్టర్ వీరయ్య రిలీసుండి పర్మిట్ తెచ్చుకొని రసాయనాల ఫ్యాక్టరీకి వెళ్ళగా కేటాయించిన కోటా శేషమున్నా నిల్వలు లేవని తిప్పి పంపారు. ఇదీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

శ్రీ చిమ్మన నాగభూషణం

కార్యదర్శి

మంగళగిరి చేనేత కార్మిక సంఘం.

ఇండియాలో హైడ్రోస్ తయారు చేసే ఫ్యాక్టరీలు మూడు వున్నవి. అవి బొంబాయి, ఓ. కె. కెమికల్స్ లిమిటెడ్ ఇండియన్ ఎలక్ట్రికల్స్ అండ్ కెమికల్స్ కంపెనీలు మనదేశంలో హైడ్రోస్ ఉత్పత్తి చేస్తున్న వి. ఈ మూడు ఫ్యాక్టరీలు హైడ్రోస్ రేటు నిర్ణయించుటలో హద్దు ఆదుపులేని దురాశకు ప్రవర్తించుకున్నవి.

ఇతరదేశాలనుండి హైడ్రోస్‌దిగుమతి చేసుకొంటే కే. జి. 5.00 రూపాయలు పడ్తేది. దిగుమతి రద్దు చేసిన తరువాత ఫ్యాక్టరీల్లో హైడ్రోస్ కే. జి. 7-75 పైసలు ఫ్యాక్టరీలోనూ మిల్లు యించారు. ఆ రేటును ఈ మధ్యకాలంలో కే. లో. రు. 9-75 పైసలకు పంచారు. దిగుమతి చేసుకొన్న హైడ్రోస్ కంటె రెట్టింపు రేటుకైనా హైడ్రోస్ సమ్లయిటయటానికి ఫ్యాక్టరీలు సిద్ధపడటంలేదు.

ఫ్యాక్టరీవద్ద ఈ రేటుకు చేనేత పరిశ్రమకు కావలసినదాంట్లో నాల్గవవంతు కూడా సప్లయిచేయటంలేదు. స్టాకులేదని సమాధానం చెబుతారు. ఫ్యాక్టరీ నోటీసు బోర్డుమీద వారు నిర్ణయించిన పైరేటు వుంటుంది. ఆ తరణంలో కే. లో. రు. 20-00 రూపాయలకు అమ్ముతున్నారు. దిగుమతి చేసుకొనే హైడ్రోస్ రేటుకంటే ఇదిమూడురెట్లు అధికం స్వదేశీ పరిశ్రమ ప్రోత్సాహం పేరుతో చేనేత పరిశ్రమకు అవసరాలను గుర్తవ్యాపారుల దోపిడికి గురిచేయటం చేనేత పరిశ్రమను నాశనం చేయటానికి ప్రయత్నించటమే.

రంగులు, రసాయినాల గుర్తవ్యాపకుల మనస్తత్వం ఎంత నిర్లక్ష్యంగా వుంటుకొని వున్నదో, మంత్రుల ఆర్డర్లను కూడా ఏవిధంగా నిర్వహ్యంచేయస్తున్నారో, మంగళగిరి హాండ్లూం వీవర్సు అనుభవం మాత్రే బోధపరుతుంది.

మంత్రిగారి ఆర్డరు చెల్లకాగితంతో సమానం

కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు రసాయనాలశాఖ మంత్రిగా వుండగా మంగళగిరి వచ్చిన సందర్భంలో మంగళగిరి హాండ్లూం వీవర్సు ఆప్తోపీయేషను, రంగులు రసాయనాలు తరలింపుగురించి, అవి దొరకనందువల్ల కలుగుచున్న యిబ్బందులను మంత్రిగారికి విన్నించుకొనగా, అమన మాట్లడి వీరయ్య కోసినీయేషను వారికి మూడు టన్నుల హైడ్రోస్‌కోటాపర్మిట్ ఆర్డరుయిచ్చారు. సెక్టర్ వీరయ్య రిలీసుండి పర్మిట్ తెచ్చుకొని రసాయనాల ఫ్యాక్టరీకి వెళ్ళగా కేటాయించిన కోటా శేషమున్నా నిల్వలు లేవని తిప్పి పంపారు. ఇదీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

రిజర్వుబ్యాంక్ ఉద్యోగుల సమస్య

పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

రిజర్వుబ్యాంక్ ఉద్యోగులకు, మేనేజ్‌మెంట్‌కుమధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించేందుకు తోక్యంచేసుకోవలసిందిగా నేడు 15 మంది పార్లమెంటు సభ్యులు ప్రధాన్యానికి విజ్ఞప్తిచేశారు.

రిజర్వు బ్యాంకు అధికారులు, ఉద్యోగ ప్రతినిధులతో కూర్చొని వివిధ సమస్యలను పరిష్కరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అనేక సమస్యలపై ఉద్యోగులలో తీవ్ర మైన అసంతృప్తి ఏర్పడింది. ఉద్యోగుల ఆర్గనైజేషన్ సమ్మె నోటీసు యిచ్చినప్పటికి, ప్రభుత్వం రెండు పక్షాల మధ్య ఆరికట్టాలనీ కోరుతున్నాము. ఒప్పందం కుదిర్చేందుకు యింతవరకూ తోక్యం చేసుకోలేదని వారు ఆ ప్రకటనలో విమర్శించారు.

సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన వారిలో శ్రీయుతులు : యస్. ఎ. డాంగే, యస్. యం. బెనర్జీ, హిరేన్‌ముఖర్జీ, మధులిమాయే తోడ్కొన్నాయి. యస్. కి. పటాకీ, జార్జి ఫెర్నాండెజ్ తదితరులు వున్నారు.

అణ్వాయుధోత్పత్తి పథంలో ఇజ్రాయిల్

జెనీవా, ఏప్రిల్ 7

ఫ్రాన్స్ సహకారంతో ఇజ్రాయిల్ నెగేవ్ ఎడారిలో అణ్వాయుధాల తయారీ ప్రారంభించి యుండవచ్చునని స్వీడిష్ హాండెల్స్ జీటంగ్ అనే స్వీడ్ పత్రిక వెల్లడించింది.

ఇజ్రాయిల్ అణ్వాయుధ ఆయుధోత్పత్తి విషయంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు చార్లెస్ డిగాల్ యిటీవల విడించిన పిని నిషేధాలకు ఇదే కారణమై యుంటుందని ఆవ్యక్తిక పేర్కొంది.

ఇజ్రాయిల్‌కు, ఫ్రాన్స్‌కు మధ్య 1968లో రహస్యంగా జరిగిన ఒడంబడిక మేరకు నెగేవ్ ఎడారిలో ది డిమోనాలో అణుపరిశోధనా కేంద్రమని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఫ్రాన్స్ అస్పట్లో ఇజ్రాయిల్‌కు కొంత ప్లుటోనియంనుకూడా సరఫరా చేసింది. వేరు డిమోనాలో ఇజ్రాయిల్ స్వయంగా యురేనియం-235 నుండి ప్లుటోనియంను తయారు చేసుకొంటూంది.

నిర్వహించుతూందని మా అభిప్రాయం. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మార్క్సిజం-లెనినిజం ప్ర

విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 9 బుధవారం

పేచీకోరు ధోరణి

కృష్ణానది జలాల పంపిణీపై జరిగిన ముఖాముఖి చర్చలన్నీ విఫలం కావటంతో, కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను నియమించటానికి నిశ్చయించింది. ట్రిబ్యునల్ తీర్పుకు అన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో కట్టుబడి అమలుజరపటమే సమస్యకు పరిష్కార మార్గం.

మైసూరు ముఖ్యమంత్రి వీరేంద్రపాటిల్ వైఖరి ఇందుకు విరుద్ధంగాఉంది. ట్రిబ్యునల్ నియామకానికి కారణం ఆంధ్ర ప్రభుత్వమేనంటూ, ఈనాడు తిరిగి వీరేంద్రపాటిల్ ప్రకటించడం, బాధ్యతాయుత ప్రవర్తనకు చిహ్నంకాదు. పేచీకోరు ధోరణికి మాత్రమేచిహ్నం.

కృష్ణానదిలో నీటి ప్రవాహం ఎంత అనేది ఒక వివాదగ్రస్త అంశంగా తయారైంది.

1951 లో వివిధ రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ జరిగింది. అనిష్పత్తిని మార్చుకుండానే గుల్జారీ కమిషన్, తిరిగి వివిధ రాష్ట్రాలకు వాటాలను పెంచింది. నదీ ప్రవాహ పరిమాణం పెరిగినందున ఈ పంపిణీ జరిగింది.

ఈ పంపిణీ వల్ల తమకు అన్యాయం జరిగినట్లు, మైసూరు, మహారాష్ట్రలు నాటినుండి నేటివరకు పేచీ పెడుతూనే ఉన్నాయి.

నదీ ప్రవాహాన్ని ప్రధానంగా వ్యవసాయక ప్రయోజనాలకు వినియోగించాలనేది అంతర్జాతీయంగా అంగీకృత సాంప్రదాయం. ఇందుకు విరుద్ధంగా మహారాష్ట్రి, కృష్ణానది నీటిని పశ్చిమానికి మళ్ళించి కొయినా విద్యుత్కేంద్రానికి వాడుకుంటున్నది. మైసూరుకు న్యాయమైన వాటా లభించినా సంతృప్తి కలగలేదు.

గోదావరి, కృష్ణానదులకు కలిపి ఒకే ట్రిబ్యునల్‌ను నియమించాలనే మరో పేచీని మైసూరు సృష్టిస్తున్నది. గోదావరి నదీజలాలను కృష్ణానదిగానికి మళ్ళించుకోవటం ఇప్పట్లో సాధ్యమయ్యే పథకంకాదు. గోదావరీ జలాలపై హక్కుగల రాష్ట్రాలు, ఇంకా చాలా ఉన్నాయి కనుక ఏ పరిస్థితులలోనూ రెండు నదులకు కలిపి ఒకే ట్రిబ్యునల్‌ను నియమించటం అసమంజసం.

కృష్ణానదీ జలాల పంపిణీ విషయమై మాత్రమే ప్రస్తుతానికి ట్రిబ్యునల్ నియామకం జరిగింది. గోదావరి జలాల ప్రస్తావన లేదు.

కనుక ఇకనైనా మైసూరు, మహారాష్ట్రి ప్రభుత్వాలు తమ పేచీకోరు వైఖరిని విడనాడి, ట్రిబ్యునల్ తీర్పుకు కట్టుబడిఉండే ధోరణి ప్రదర్శించటం మంచిది. అంతర్రాష్ట్రీయ వివాదాలను విండ్లతరబడి రావణాసుర కాష్టంలాగా రగల్చటం ఎవరికీ శ్రేయస్కరంకాదు.

శ్రామికవర్గ అంతర్జాతీయతపట్లు పెంచి కమ్యూనిస్టుపార్టీ దృఢదీక్ష

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 50వ వార్షికోత్సవసందర్భంలో పెంచిపార్టీప్రణాళిక సారాంశం

"పెంచి కమ్యూనిస్టు పార్టీ భవిష్యత్తం" అనే పేరుతో ఈ పార్టీ ప్రధాన కార్యదర్శి వాల్డెక్ రోచెట్ ఒక పుస్తకం వ్రాశారు. సామాజిక అభివృద్ధిక్రమానుసారం సోషలిజంకోసం పెంచి కార్మికవర్గ పోరాటాల గురించి ఇందులో వివరించారు. ఫ్రాన్స్‌లోని ప్రధాన వివిధ రంగాలలో కార్మికవర్గ పోరాటాల చరిత్రను ఈ గ్రంథంలోని ప్రధాన విషయాల గురించి వివరించవలసిందిగా రోచెట్‌ను కోరగా ఆయన చెప్పిన విషయాలు ఇవి:

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 50 వ వార్షికోత్సవం జరుగుతున్న ఈ రోజుల్లో ప్రపంచ విప్లవోద్యమం చరిత్రలో ఒక ప్రముఖ పుట్టమని చెప్పవచ్చు. ప్రస్తుత కమ్యూనిస్టు ఉద్యమానికి పునాదివేసిన మూడవ ఇంటర్నేషనల్ స్థానాన్ని, అక్టోబరు విప్లవంవల్ల సాధ్యమైంది. రష్యాలో జరిగిన ఈఅక్టోబరు విప్లవంప్రపంచ శ్రామికవర్గ పోరాటాల చరిత్రలో ఎంతో ప్రాధాన్యతకల్గి ఉంది. ఫ్రాన్స్‌లోని కార్మికవర్గ ఆగడాలపై అక్టోబరు విప్లవం ఎంతో ప్రభావం కల్గించింది. సంస్కరణవాద తత్వంనుండి, అరకొరవాదంనుండి బైట పడటానికి. సోషలిజం బాట లో అడుగిడి ముందుకు సాగడానికి ఎంతగానో తోడ్పడింది. ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ 1920 లో స్థాపించబడింది ఫ్రెంచి సోషలిస్టు ఉద్యమం, కార్మికవర్గ ఉద్యమం తన ఉత్తమ విప్లవ సాంప్రదాయాన్ని తిరిగి సంపాదించుకోగలిగింది

"సోషలిజం వైపుగా ప్రయాణం" అన్న అధ్యాయం నాగంశంలోవున్నది. అందులో ఉన్న విషయం ఏమిటి: పెట్టుబడిదారీ విధానాన్నికూలదోసి, సోషలిస్టునమూనాను సాధించడానికి కార్మికవర్గ శక్తి కార్మికవర్గానికిస్ఫూర్తినివ్వడం, సోషలిజంకోసం ప్రాణాలనైనా అర్పించడానికి సిద్ధపడటం కార్మికవర్గ ఐక్యతకోసం ప్రయత్నించడం, కార్మికవర్గ ప్రజాస్వామ్యం ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడం, ఇవన్నీ ఎలా సాధ్యమవుతాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఈ అధ్యాయంలో ఉన్నాయి. ఈ అధ్యాయం చదివిన తరువాత ఈ ప్రశ్నలన్నీ ఒకే రకమైన మార్గాన ఒకే విధంగా చేరుకోవడం జరగదని అవగాహన అవుతుంది. ఫ్రెంచి కార్మికవర్గ ప్రజాస్వామ్యం ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడం కార్మికవర్గ నియంతృత్వం ఏర్పరుచుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని ఈ అధ్యాయం ఎత్తిచూపుతుంది. ఈ అధ్యాయంలో ఫ్రెంచి కార్మికవర్గ ప్రజాస్వామ్యం ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడానికి ఉపయోగపడే అనేక ఆచరణాత్మక సూచనలు ఇవ్వబడ్డాయి. ఈ సూచనలు 1957, 1960 సంవత్సరాలలో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభలద్వారా మరింత అభివృద్ధిచేయబడినాయి.

"సోషలిజం వైపుగా ప్రయాణం" అన్న అధ్యాయం నాగంశంలోవున్నది. అందులో ఉన్న విషయం ఏమిటి: పెట్టుబడిదారీ విధానాన్నికూలదోసి, సోషలిస్టునమూనాను సాధించడానికోసం ఫ్రెంచి కార్మికవర్గ శక్తి కార్మికవర్గానికిస్ఫూర్తినివ్వడం, కార్మికవర్గ ప్రజాస్వామ్యం ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడం, కార్మికవర్గ నియంతృత్వం ఏర్పరుచుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని ఈ అధ్యాయం ఎత్తిచూపుతుంది. ఈ అధ్యాయంలో ఫ్రెంచి కార్మికవర్గ ప్రజాస్వామ్యం ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడానికి ఉపయోగపడే అనేక ఆచరణాత్మక సూచనలు ఇవ్వబడ్డాయి. ఈ సూచనలు 1957, 1960 సంవత్సరాలలో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభలద్వారా మరింత అభివృద్ధిచేయబడినాయి.

ఫ్రెంచిపార్టీ ప్రణాళిక

ఈఅభిప్రాయాలను అనుసరించే ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ 17వ, 18వ కాంగ్రెస్‌లలో ఈ సోషలిస్టు విప్లవ సాధారణ సూత్రాలను, వర్తమాన ఫ్రాన్స్‌లోని ప్రత్యేకపరిస్థితులకు, అన్వయించడం జరిగింది. గత డిసెంబరులో ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఫ్రెంచిపార్టీ మానిఫెస్టోను ఆమోదించింది. పాన్నువంటి దేశాలలో శాంతియుత పరివర్తనద్వారా అంటే అంతర్యుద్ధం అవసరం లేకుండానే సోషలిజాన్ని చేసుకోవచ్చునని. అందుకు అవకాశం ఉన్నదని ఈ మ్యానిఫెస్టో విస్తృతంగా ప్రచారం చేసింది. అందుకుగల నిర్దిష్ట పరిస్థితులు ఫ్రాన్స్‌లో ఏవిధంగా వున్నదీ కూడా ఇందులో వివరించడం జరిగింది. శాంతియుత పరివర్తనద్వారా సోషలిజం సాధించవచ్చునని చెప్పినంత మాత్రాన అతి నిశితమైన వర్గ పోరాటం లేకుండానే అది సాధ్యమవుతుందని దీని అర్థంకాదు.

శాంతియుతంగానే సోషలిజాన్ని చేసుకోవాలని మనం ఎంతగా అభిలషించినా నన్నటికీ, బూర్జువావర్గం ప్రజలపై హింసాకాండ ప్రయోగించడానికి సంసిద్ధమవుతుందన్న విషయం ఏన్నరించకూడదు. అట్టి సందర్భంలో కార్మికవర్గమూ ప్రజాసామాన్యమూ సోషలిజం సాధనకు శాంతియుత మార్గానికి తిన్నగైన. అన్యమైన పద్ధతిని చేపట్టవలసి ఉంటుంది.

అది శాంతియుత మార్గమైనప్పటికీ లేక తిర్పున్నమైన ఏ మార్గం అయినప్పటికీ అది కార్మికవర్గ ఐక్యత ద్వారానూ మిగిలిన అని అభివృద్ధికర శక్తులను కార్మికవర్గం కూడ గట్టడం ద్వారానూ మాత్రమే సోషలిజాన్ని తీసుకువస్తుంది. ఆన్నిచోటాల చిట్టచివరకు సోషలిజాన్ని చేసుకోవడం తప్పదని అనుకోకూడదు. అన్నీ ఒకే రకమైన మార్గాన ఒకే విధంగా చేసుకోవడం సాధ్యమౌతుందన్న విషయాన్ని మనం మరువకూడదు.

శాంతియుత పరివర్తనఅంటే వర్గ సామరస్యంకాదు

అయితే ఇక్కడ గమనించవలసిన ఒక ముఖ్య విషయమేమంటే సోషలిజాన్ని ఏ విధమైనమార్గంలో తెచ్చినా, ఏ పద్ధతిలో తెచ్చినా, అది వర్గ సామరస్యమనానికి దారితీయదు. కమ్యూనిస్టులతో చేయి చేయి కలిపి ప్రజాస్వామ్యంకోసం, సోషలిజం కోసం పోరాడవలసి ఉంటుంది.

ప్రగతిశీల ప్రజాస్వామ్యం కోసం జరిపే పోరాటం సోషలిజంకోసం, జరిపే పోరాటంలో ఒక ప్రధాన అంతర్భాగమే. ప్రగతిశీల ప్రజాస్వామ్య పరిపాలన నెలకొల్పడం అంటే బడా బూర్జువా వర్గాన్ని వేయవర్గం, ఆర్థిక ప్రాబల్యంగల గ్రూపులన్నిటిని అణగదొక్కటాన్ని పరిమితం చేయగల అనేక ఆర్థిక సాంఘికసంస్కరణలను అంతర్భాగమునుపే ఆ మజిలీ పర్యంతం అన్నమాట.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 50 వ వార్షికోత్సవసందర్భంలో ఈరోజుల్లో మార్క్సిస్టులెనినిస్టుపార్టీ విధ్వంసకసమస్యలకుగాను ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ఎక్కువ ప్రాధాన్యత యిచ్చిన విషయాన్ని మనం గుర్తించవలసి ఉంటుంది. ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు కార్మికవర్గం, దాని మిత్రులు కలసి రాజ్యాధికారాన్ని సంపాదించి, పెట్టుబడిదారీ విధానాన్ని కూలద్రోసి సోషలిజాన్ని సాధించాలనీ. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ అందుకై పోరాడే విప్లవ పార్టీ అనీ బాహాటంగా ఎల్లప్పుడూ ప్రకటించుతూనే ఉంది.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ, ఫ్రెంచి కార్మికవర్గ పార్టీ కాకా అంతేకాక ప్రధాన ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీలో సుమారు 80.1 మంది సభ్యులు కార్మికులు అంతేకాకుండా 1959 నుండి 1967 వరకు పార్టీలో కార్మికుల సంఖ్య 8.1 శాతం పెరిగింది.

కార్మికులతో పాటు అనేకమంది ఆఫీసు ఉద్యోగులు, వ్యవసాయదారులు, వృత్తిదారులు, మేధావులు, సోషలిజం కోసం పోరాడే ప్రధాన పార్టీ వేదికపై ఐక్యమయ్యారు.

ఫ్రెంచి పార్టీ క్రమంగా బలపడుతూంది. గతసంవత్సరం 55 వేలమంది కొత్తసభ్యులు చేరారు. ఇందులో అత్యధిక సంఖ్యాకులు నిజాయితీ, ఉద్యోగంగల యువజనులు. కమ్యూనిస్టుపార్టీ ప్రతీ ధారా పార్టీగా మిక సంస్థలోను, ఇతర సంస్థలలోను, గ్రామీణ ప్రాంతాలలోను వేలాది వర్గాలలో గూడా పరిచేస్తుంది. 1968 మే, జూన్ నెలల్లో సాగించిన ఉద్యమ సందర్భంలో ఇతర వస్తపోరాటాలలో వలెనే కమ్యూనిస్టులు శ్రామిక ప్రజలకు ముందుండి ప్రభుత్వ శిబిరంనుండి పోరాడుతున్నారు.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ 17 వ మహానభలలో ఆమోదించబడిన సూత్రాన వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రీకృత ప్రజాస్వామ్య ప్రాతిపదికపై పార్టీ అంతర్గతిక ప్రజాస్వామ్యాన్ని సుసంపన్నంగా పెంపొందించాలని నొక్కి చెప్పబడింది. సూర్యిప్పుడు లెనినిజం కామింటర్న్ ఎప్పటివలె మనకు చెప్పిదేమంటే సూత్రాల పట్ల నిబద్ధత, ఎత్తుగడలపట్ల సర్దుబాటు వైఖరిఅవసరమనీ అంటే మితవాద సంస్కరణవాదానికి నేను రెండుసార్లు రిపోర్టు వ్రాసి పంపాను. బిట్ట్ దందాదార్ట్ అంతకనిని ఒక రిపోర్టు వ్రాసి పంపేదాడు.

5-3-69 వ తేదీని భీమవరం పోస్టులు యివ్వెక్టరు విచారణ చేయుటకు వచ్చాడు. యిన్స్పెక్టరుగారి ఎంక్వయిరీలో గుమస్తా మామూలు ఆడిగినట్టుగా సాక్ష్యం చెప్పాను. నా దగ్గరవున్న పెన్షన్ పేనీస్ రెండు కవర్లు తీసుకున్నాడు. నాకు తగిన చెరిపే చేయుటంవలన మిగిలిపోయిన "బ్లిట్జ్" పేస్టుతోనూ చూపెట్టాను. అవి తీసుకొని నోట్ చేసుకొని వెళ్లాడు. విచారణ జరిగిన తరువాత సూర్యారావు శెలవుపెట్టి, తనపైన, పోస్టుమాస్టరుపైన ఏమి చర్యలు తీసుకొనకుండా భీమవరం వెళ్ళి ఎనస్పెక్టరుగారిద్వారా సూపరింటెండెంటు గార్కి రిపోర్టు వ్రాయించుకున్నట్టు తెలుస్తున్నది.

వారిపై ఏవిధమైన చర్య తీసుకొనకపోవటంవలన మార్చి 16 వ తేదీన విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ వారు రెండు కవర్లు వచ్చినవి, వానికి 35 పైసలు ఆదనపుచార్జీసహాలు చేశాడు. ఆకవర్లు బంగారు ధర్మకాటామీర మార్టేరు పెనుగొండలో తూకం చేయగా 15గ్రాములలో పుగాలవున్నది. ధర్మకాటా బిళ్ళపై రశీదులు రాసిచ్చినట్లుగా చెప్పారు. వారికి పంపించాను. 15-3-69 వ తేదీని నాకు వారంనెల "బ్లిట్" పేరుకు కట్టిన నేను రోజా పోస్టాఫీసుకు వెళ్ళి అడగగా, రాలేదని చెప్పి వాడు. 18-3-69 వ తేదీని నేను పూర్ వెళ్ళుతూ ఆంధ్రప్రభలో వచ్చేస్తున్న పేక మస్తాన్‌కు బ్లిట్జ్ పేరు కట్టిన యిస్తానని వృత్తాంతం ప్రాసి యిచ్చాను. ఆ వృత్తాంతం మాస్టారుకు యివ్వగా ఆతనికి పేరుకు కట్టడం యివ్వనన్నాడు. మా అబ్బాయిహాడా వెళ్ళి అడిగినప్పటికి కట్టడి యివ్వటంలేదు. 19-3-69 వ తేదీని నేను 9 గంటలకు వెళ్ళి అడగ్గా యిస్తారు మీకు వ్యవధి లేదు అని విసుక్కొంది 1 గంటకు రమ్మన్నారు.

నేను పోస్టాఫీసుకు కవర్లు కొడ్డలు ఇతర విషయాలకు వెళ్ళితే ఒకప్పుడు లేవనిఅంటూ ఒకప్పుడు ఆలస్యంచేసి ఇస్తున్నారు.

అందువలన మనియార్డర్లు కట్టుకొనుటకు యితర పనుల నిమిత్తం పెనుగొండ పోస్టాఫీసుకు వెళ్ళి మనీయార్డర్లు యితరవనులు చూసుకోవలసి వస్తుంది.

ఇన్ని అక్రమవర్తణ చేస్తున్న పోస్టు మాస్టారుని గుమాస్తా సూర్యారావుని బదిలీ చేసి తగువర్తణ వారిపై తీసుకోగలందులకు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యీ విషయాలు హైదరాబాద్ పోస్టు మాస్టరు జనరల్ ఆంధ్రనర్కిల్‌గార్కి పిటిషనుపంపి యున్నాను.

ఇట్లు

సత్తి కృష్ణారెడ్డి వ్రాలు

విశాలాంధ్ర ఏజంటు

మార్టేరు

లేఖలు

మార్టేరు పోస్టు మాష్టరు, గుమస్తా అక్రమ చర్యలు

ఆర్యా!

వట్టిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా మార్టేరు పోస్టాఫీసులో జరుగుతున్న అక్రమ వర్తణ నిమిత్తం మీ దృష్టికి తెస్తున్నాను. పోస్టు ఫీసులో గుమస్తాగా వుంటున్న సూర్యారావు వంటగ మామూలు యివ్వమని విశాలాంధ్ర ఏజెంటునుగూర్చి నన్ను అడిగాడు. నేను యివ్వటకు నిరాకరించగా పోస్టు మాస్టారు సూర్యారావు కలసి. నా పేరను విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ వారు రెండు కవర్లు పంపించారు. దానికి సరిపడా బిళ్ళలు అంటించి పంపించాడు. ఒక్కొక్క కవరుకు 30 పైసలు చొప్పున నా వద్ద పైకాలు వసూలు చేశాడు.

25—1—69 వ తేదీని నాకు యివ్వవలసిన "బ్లిట్" కట్టలు ఆరోజున యివ్వకుండా 27—1—69 వ తేదీన యిచ్చాడు. ఎవిధమయిన మనుషులకైనా మనీ ఆర్డరు పంపేటప్పుడు ముందు పోస్టాఫీసుకు వెళ్ళి మనీయార్డర్లు యితరవనులు చూసుకోవలసి వస్తుంది.

ఇన్ని అక్రమవర్తణ చేస్తున్న పోస్టు మాస్టారుని గుమాస్తా సూర్యారావుని బదిలీ చేసి తగువర్తణ వారిపై తీసుకోగలందులకు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యీ విషయాలు హైదరాబాద్ పోస్టు మాస్టరు జనరల్ ఆంధ్రనర్కిల్‌గార్కి పిటిషనుపంపి యున్నాను.

ఇట్లు

సత్తి కృష్ణారెడ్డి వ్రాలు

విశాలాంధ్ర ఏజంటు

మార్టేరు

అరుంధతీయులకు ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం

వ్యవసాయ కార్మికుల సమావేశం విజ్ఞప్తి

అక్కిరాజుపాలెం అండ్రిక, ఏప్రిల్ 8

అరుంధతీయులకు, గిరిజనులకు ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యీ నెల 6 వ తేదీన నెల్లూరు జిల్లా కావలితాలూకా బోగోలు మండా అక్కిరాజుపారి అండ్రిక గ్రామంలోని అరుంధతీయ వాడలో జరిగిన వ్యవసాయ కార్మికసంఘ జనరల్‌బాడీ సమావేశం తీర్మానించింది.

గ్రామంలో ముస్లీములు, యానాదులు, వడియలు, తుమ్మళ్లు, రజకులు నివసిస్తున్న ప్రాంతంలో అందరికి కూడలిగావున్న రెండు చెట్లువద్ద మంచినీటిబావి మంజూరై రెండళ్లు పిదపబడి కంట్రాక్టరుసహితం యిచ్చారు. ఆ బావినీరుకూడ అనేక ఆర్థిక ఖర్చులు పెట్టుకోవడం జరిగింది. కాని ఈ నాటికి త్రివ్వలేదు. లేకుండా చెరిపే చేయుటంవలన మిగిలిపోయిన "బ్లిట్జ్" పేస్టుసహితం చూపెట్టాను. అవి తీసుకొని నోట్ చేసుకొని వెళ్లాడు. విచారణ జరిగిన తరువాత సూర్యారావు శెలవుపెట్టి, తనపైన, పోస్టుమాస్టరుపైన ఏమి చర్యలు తీసుకొనకుండా భీమవరం వెళ్ళి ఎనస్పెక్టరుగారిద్వారా సూపరింటెండెంటు గార్కి రిపోర్టు వ్రాయించుకున్నట్టు తెలుస్తున్నది.

వారిపై ఏవిధమైన చర్య తీసుకొనకపోవటంవలన మార్చి 16 వ తేదీన విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ నుండి ఒక కవరు వచ్చినది, దానికి 35 పైసలు ఆదనపుచార్జీసహాలు చేశాడు. ఆకవరు బంగారు ధర్మకాటామీర మార్టేరు పెనుగొండలో తూకం చేయగా 15గ్రాములలో పుగాలవున్నది ధర్మకాటా బిళ్ళపై రశీదులు రాసిచ్చినట్లుగా చెప్పారు. వారికి పంపించాను. 15-3-69 వ తేదీని నాకు వారంనెల "బ్లిట్" పేరుకు కట్టిన నేను రోజా పోస్టాఫీసుకు వెళ్ళి అడగగా, రాలేదని చెప్పి వాడు. 18-3-69 వ తేదీని నేను పూర్ వెళ్ళుతూ ఆంధ్రప్రభలో వచ్చేస్తున్న పేక మస్తాన్‌కు బ్లిట్జ్ పేరు కట్టిన యిస్తానని వృత్తాంతం ప్రాసి యిచ్చాను. ఆ వృత్తాంతం మాస్టారుకు యివ్వగా ఆతనికి పేరుకు కట్టడం యివ్వనన్నాడు. మా అబ్బాయిహాడా వెళ్ళి అడిగినప్పటికి కట్టడి యివ్వటంలేదు. 19-3-69 వ తేదీని నేను 9 గంటలకు వెళ్ళి అడగ్గా యిస్తారు మీకు వ్యవధి లేదు అని విసుక్కొంది 1 గంటకు రమ్మన్నారు.

నేను పోస్టాఫీసుకు కవర్లు కొడ్డలు ఇతర విషయాలకు వెళ్ళితే ఒకప్పుడు లేవనిఅంటూ ఒకప్పుడు ఆలస్యంచేసి ఇస్తున్నారు.

అందువలన మనియార్డర్లు కట్టుకొనుటకు యితర పనుల నిమిత్తం పెనుగొండ పోస్టాఫీసుకు వెళ్ళి మనీయార్డర్లు యితరవనులు చూసుకోవలసి వస్తుంది.

ఇన్ని అక్రమవర్తణ చేస్తున్న పోస్టు మాస్టారుని గుమాస్తా సూర్యారావుని బదిలీ చేసి తగువర్తణ వారిపై తీసుకోగలందులకు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యీ విషయాలు హైదరాబాద్ పోస్టు మాస్టరు జనరల్ ఆంధ్రనర్కిల్‌గార్కి పిటిషనుపంపి యున్నాను.

ఇట్లు

నత్తి కృష్ణారెడ్డి వ్రాలు

విశాలాంధ్ర ఏజంటు

మార్టేరు

శంకరాచార్య బుకాయింపు

విజయవాడ, ఏప్రిల్ 7

అస్పృశ్యత సమస్యపై తాను ప్రకటించినట్లు వచ్చిన వార్తలు వాస్తవమైనవికావని జగద్గురు పూరీ శంకరాచార్య నేడిక్కడ అన్నాడు.

అస్పృశ్యత, ఆటీయగీతంపట్ల తన వైఖరిని కొందరమంది స్వార్థపరులు, ప్రజలలో తనను అప్రతిష్ఠపాలు చేసేందుకు తప్పుగా చిత్రీకరించారని శ్రీ శంకరాచార్య పేర్కొన్నాడు.

గోవర్ధ విపీఠ ఉత్సవాన్ని తిరిగి ప్రారంభించాలని తను అనుకుంటున్న సమయంలో స్వార్థపర శక్తులు తన విరంగా తనను తప్పుగా చిత్రీకరించాయని విన్నవ్రాత్రి ఢిల్లీ బయలుదేరేముందు విడుదల చేసిన వ్యక్తిగత ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

అందువలన పాట్నాలో ఏమి జరిగిందో వివరించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని స్థానిక జనసంఘ వారపత్రిక "జాగృతి" ద్వారా విడుదలచేసిన ప్రకటనలో శ్రీ శంకరాచార్య పేర్కొన్నారు.

శ్రీ ఉపాధ్యాయ హత్య

ప్రాసిక్యూషన్ వాపస

వారణాసి, ఏప్రిల్ 7

జనసంఘ్ నాయకుడు దీనదయాల్ ఉపాధ్యాయను హత్యచేసి; ప్రయాణం చేస్తున్న రైలునుండి క్రిందికి త్రోసివేశారు.

ఈ విషయాన్ని జల్లా సెషన్సుకోర్టు జడ్జి ముఖీరర్ ముందు ప్రాసిక్యూటర్ శ్రీ పి. యన్ సింగ్ పేర్కొన్నాడు ఉపాధ్యాయను హత్యచేసినవి ఆరోపణను యిద్దరు వ్యక్తులపై పెట్టడం జరిగింది.

తన వాదనను ఉపసంహరించుకుంటూ, వారణాసి స్టేషన్‌వద్ద రైల్వే కంపెనర్‌కు సహాయం యిచ్చింది శ్రీ ఉపాధ్యాయేనని శ్రీ సింగ్ అన్నాడు.

కేసును దర్యాప్తు జరిపిన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ఏమీతెలియనివాడని శ్రీ సింగ్ చేష్టడు సహించవానిని. కాపున మొదటనే పేర్కొన్నాడు. ఉపాధ్యాయ భౌతికకాయంపై గాయాలను చూపించే రెండు ఫొటోలను న్యాయవాది కోర్టులో చూపించారు.

వాదనలు కొనసాగుతుండగా కోర్టులంచ్‌కి లేచింది.

పూరీ శంకరాచార్యపై చర్య తీసుకోవాలి

అన్యా,

ఇటీవల పాట్నాలో జరిగిన విశ్వహిందూ పరిషత్ సమావేశంలో జగద్గురు పూరీ శంకరాచార్య అంటరానితనాన్ని గురించి చెప్పిన ఉపన్యాసం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను వ్యతిరేకించడమౌతుంది. తాతియగీతం పాడేసంవర్ణంలో పరిశోనుండి వెళ్ళిపోవుట దేశాన్నే వినాశనంచేయడమౌతుంది జగద్గురువు లంచువుండి శంకర పీఠాని ఎతియే ఇటువంటి అల్పమైన ఉపన్యాసాలు చేస్తాడు ఆశ్చర్యం.

కాపున ఈ మేరకు ప్రధానితో చర్చించి దానికి విధాన పరిషత్ ఛైర్మన్ శ్రీ డి. డి. ఖన్నాను ఆదేశమందలి ఎన్నుకున్నది.

కాపనమండలి కాంగ్రెసు నాయకులు

ఆంధ్రపత్రిక

వుంగనూరులో శ్రీ రాజారాంకు సన్మానం

వుంగనూరు, ఏప్రిల్ 8

వుంగనూరు జనవరాజా ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవలఆంధ్రసారస్వతపరిషత్ వార్షికోత్సవం శ్రీ ఉపేంద్ర శంకర నారాయణరాజా (వ్యసాయోపాధ్యాయుడు) అధ్యక్షతన జరిగింది.

శ్రీ బద్వేల మునిసన్నయ్య (ఆంధ్ర వండితుడు) ప్రధాన అతిథులను పరిచయం చేశారు.

అధ్యక్షులు శ్రీ ఉపేంద్ర శంకరనారాయణరాజు తన కౌటిలజీవిత ఆనంతరం శ్రీ పి. కన్నయ్యరెడ్డి పాఠశాల ఆంధ్ర సారస్వత పరిషత్ సూపరింటెండెంటు శ్రీ మద్దూంతకం రాజారాంకు పట్టాలుదానం చేశారు.

శ్రీ మద్దూంతకం రాజారాం తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ చిరకీర్తిన సమాధాన మిచ్చారు.

రమణక్కపేటకు హైస్కూలు

వార్షికోత్సవం

రమణక్కపేట, ఏప్రియల్ 8

కృష్ణాజిల్లా రమణక్కపేట పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం ఈ నెల 6 వ తేదీన నూజివీడు యస్. ఆర్. ఆర్. వి. ఎ. ఎం.సి. స్కూలుప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి కోటేశ్వరరావు వార్షిక నివేదికను చదివారు. తదుపరి శ్రీయుతులు ఆర్. సత్యనారాయణ, కె. సాంబశివరావు, (సీనియర్ డిప్యూటీ యిన్స్పెక్టరు) టి. సుబ్రహ్మణ్యం, కె. సీతారామిరెడ్డి మొదలగు పెద్దలు (హైస్కూలు కమిటీ ప్రెసిడెంట్) ఉన్నతంచాలు ఆటలలో గెలుపొందినవారికిబహుమతులు, ఆహా తరగతుల పాఠ్యాంశములలో ప్రథమ ద్వితీయ శ్రేణి పొడుటకు సంపాదించిన పాలకులకు బహుమతి ప్రధానం చేశారు.

పూరీ శంకరాచార్యపై చర్య తీసుకోవాలి

అన్యా,

ఇటీవల పాట్నాలో జరిగిన విశ్వహిందూ పరిషత్ సమావేశంలో జగద్గురు పూరీ శంకరాచార్య అంటరానితనాన్ని గురించి చెప్పిన ఉపన్యాసం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను వ్యతిరేకించడమౌతుంది. తాతియగీతం పాడేసంవర్ణంలో పరిశోనుండి వెళ్ళిపోవుట దేశాన్నే వినాశనంచేయడమౌతుంది జగద్గురువు లంచువుండి శంకర పీఠాని ఎతియే ఇటువంటి అల్పమైన ఉపన్యాసాలు చేస్తాడు ఆశ్చర్యం.

కాపున ఈ మేరకు ప్రధానితో చర్చించి దానికి విధాన పరిషత్ ఛైర్మన్ శ్రీ డి. డి. ఖన్నాను ఆదేశమందలి ఎన్నుకున్నది.

కాపనమండలి కాంగ్రెసు నాయకులు

బ్రిటన్‌లో శిక్షుజాతిపట్ల వివక్షత

వండేషూర్, ఏప్రిల్ 7

బ్రిటన్‌లో శిక్షు జాతిపట్ల వివక్షత చూపుచున్నందుకు బ్రిటిషు ప్రభుత్వంతో భారత ప్రభుత్వం తర్కించేలాగుచూడాలని పంజాబ్ విధాన సభపట్ల తీర్మానంలో కోరింది. ఈ మేరకు ప్రధానితో చర్చించడానికి విధాన పరిషత్ ఛైర్మన్ శ్రీ డి. డి. ఖన్నాను శాసనమండలి ఎన్నుకున్నది.

కాపనమండలి కాంగ్రెసు నాయకుడు

ఆంధ్రపత్రిక

సిరమిక్స్ కేంద్ర అధికారి స్వార్థం

రాజమండ్రిఫ్యాక్టరీ సాహా చేస్తున్నా చర్యతీసుకొనని వైనం

రాజమండ్రి, ఏప్రిల్ 8

రాజమండ్రి - రవళేశ్వరం మార్గంలో 1958 లో ప్రభుత్వ ఆధ్వర్యాన నెలకొల్పిన 8 లక్షల రూపాయల ఖర్చుతో గవర్నమెంటు సిరమిక్స్ కేంద్రం స్థాపింపబడింది.

ఇందులో ఛార్‌డాడీ, వాటర్ గ్రౌండ్ ఫెల్స్‌పార్, ఫైర్‌క్లే మోర్టార్, సాగర్‌దాడీ వివిధ రకాల దాడీలను కావలసిన వైట్‌గ్లేజ్, ఒపెల్, వైట్ గ్లేజ్ ట్రాన్స్‌పరెంట్, బాక్ లెట్ గ్లేజ్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వగైరా సమకూర్చి తయారు చేస్తారు.

ఈ వస్తువుల్ని ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రభుత్వ పాటరీ కేంద్రాలకు, ప్రైవేటు కంపెనీలకి సప్లయి చేస్తారు.

ఇదే సెంటర్‌లో 1959 లో ప్రారంభించిన కృనిబుల్ విభాగానికి రిపోర్టు ఆసిస్టెంటుగా ఎ. ప్రభాకరరావు నియమింపబడ్డారు. తిరిగి వీరిని 1961 లో క్రూసిబుల్ విభాగానికి స్పెషల్ ఆఫీసరుగాను, సిరమిక్స్ సెంటర్

7 లారీల ధాన్యం పట్టివేత

జగ్గయ్యపేట వద్ద

విజయవాడ, ఏప్రిల్ 7

కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట తాలూకా వత్సవాయి గ్రామంవద్ద దొంగతనంగా రవాణా చేస్తున్న 7 లారీల ధాన్యాన్ని పట్టుకున్నారు.

ఈ ధాన్యం విలువ దాదాపు రు. 50000 వుంటుందని అంచనావేశారు. కృష్ణాజిల్లా నుండి ఖమ్మంజిల్లాకు దొంగతనంగా ఈ ధాన్యాన్ని రవాణాచేస్తుండగా పట్టుకోవటం జరిగిందని కృష్ణాజిల్లా సప్లయి అధికారి వేదాంత ప్రకటనలో తెలియచేశారు.

పశవర్చుకున్నధాన్యాన్ని తర్వాత జగ్గయ్యపేటవద్ద కో.ఆపరేటివ్ సొసైటీల్లోను విక్రయం చేయటం జరిగిందని ఆ ప్రతినిధి ప్రకటనలో తెలియచేశారు.

చంద్రశేఖర్ సవాల్

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ నిర్ణయంపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

తనను మందలించాలని నిర్ణయం తీసుకోవటంపై కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గానికిగల అధికారాలను రాజ్యసభ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ నేడు సవాల్ చేశారు.

శ్రీ చంద్రశేఖర్‌ను మందలించాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం గత శుక్రవారం నిర్ణయం తీసుకున్న విషయం పాఠకులకు విదితమే.

ఈర్ష్యా న్యవహారాలపై నిష్పాక్షికమైన దర్యాప్తు జరిపాలనే డిమాండును గత వారం ప్రధానికి రాసిన లేఖలో శ్రీ చంద్రశేఖర్ పునరుద్ఘాటించినట్లు తెలుస్తోంది. శ్రీ దేశాయ్ ప్రవర్తనపైకూడా విచారణ జరిపించాలని శ్రీ చంద్రశేఖర్ ఆలేఖలో డిమాండ్ చేశారు.

ఈ విషయమై శ్రీ కామరాజ్, శ్రీ జగ్‌జీవన్‌రామ్ వేర్కొన్న విషయాల దృష్ట్యా విస్పష్టికమైన దర్యాప్తు అవసరమని ఆయన అన్నారు. ప్రజాభిప్రాయాన్ని దిసాస్టిమెంటర్ దర్యాప్తునంతృప్తిపరచలేదని ఆయన పేర్కొన్నారు.

తన కుమారుని సంస్థలో పెట్టుబడిపెట్టేందుకు శ్రీ మురార్జీదేశాయి నేవింగ్స్ డిపాజిట్ నుండి రు.33,000 తీసుకున్నారని శ్రీ చంద్రశేఖర్ ఆరోపించారు.

ఏలూరు కాల్వ లాకులవద్ద మూడు శవాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 7

ఏలూరు కాలువ లాకులవద్ద నిన్న, ఈ రోజున మూడు శవాలు కనుగొనబడ్డాయి. వాటిలో ఒకటి పురుషుని శవం. ఈ దేహాన్ని బయటకు తీయగల్గారు. ఆ శవం చాలా భయంకరంగా ఉంది. 10 రోజులనుండి నీటిలో నానినట్లు కన్పడుతున్నది. చర్మం ఊడివచ్చినందున గుర్తు పట్టటానికి కూడా కష్టమయేట్లు వున్నది.

రెండో శవం శ్రీ దసి, మూడవది ఒక వసిపాపదసి, కాలంచబడుతున్నది, లాకుల వద్ద 20 అడుగుల వరకు నీరు లోతుగావుంది. లాకులు ఎత్తినట్లయితే శవాలు దొరకవచ్చని అభిప్రాయపడ్డారు. ఇవ్వాళ శవాలు మునిగి పోయాయి. లాకులు ఎత్తాలంటే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అనుమతి అవసరం. ఆయన పట్టణంలో లేరు. అందుచే శవాలు తీయటం ఆలస్యం అయింది.

సమాచార శాఖా కార్యాలయంపై దాడి

హైదరాబాద్, ఏప్రిల్ 7

కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ కార్యాలయంపై 30 మంది అంధోళన కారులు దాడిచేసి పెరిపింటర్‌ను ధ్వంసంచేసి, కొన్ని సైకిళ్ళను తగులపెట్టి 250 రూపాయలను ఎత్తుకుని పోయారు. సమాచారశాఖ అధికారిని కొట్టారు.

మంటలను కార్యాలయ సిబ్బంది ఆర్పి వేసింది. సమాచారశాఖాధికారి శ్రీ సుబ్బన్న వత్తికా విలేకరులతో మాట్లాడుతూ, దాడి చేసినవారు విద్యార్థులలాగా కనపడటం లేదని వారు సంఘ వ్యతిరేకులని తాను భావిస్తున్నా నని అన్నారు.

ప్రింటింగ్‌ప్రెస్‌కు నిప్పు

ఈ రోజార్తి తెలంగాణా అంధోళన కారులు ప్రింటింగ్‌ప్రెస్‌కు, స్టేషనరీషాప్స్‌కి నిప్పుపెట్టారు.

ఈ రెండుసంస్థలు ఇంగ్లీషు దినపత్రిక "డక్కన్‌క్రానికల్"కు చెందినవి నష్టం వివరాలిఇంకా అందలేదు. అగ్నిమాపక శకటాలు వచ్చి మంటలను ఆదుపులో పెట్టాయి.

నేపాల్ ప్రధానిగా శ్రీ కీర్తినిధిబిస్తా

భాట్మండు, ఏప్రిల్ 7

నేపాల్ మాజీ ఉపప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా నేపాల్ ప్రధాన మంత్రిగా నియమింపబడ్డారు. శ్రీ సూర్యబహదూర్‌థాపా రాజీనామాను అంగీకరించిన మీదట నియామకం జరిపినట్లు రాజప్రాసాదవర్గాలు తెల్పినట్లు ఏపీ వార్తా సంస్థ ఒకటి వ్యాఖ్యానించింది.

కచ్ సమస్యపై అంగీకారం

భారత్ - పాక్ ప్రతినిధుల మధ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

సింధ్-కచ్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న కంట్రోల్ స్తూపం వివాదం భారత్-పాక్ ప్రతినిధుల సమావేశంలో పరిష్కార మయింది.

ఈ స్తూపం భారతదేశ భూభాగంలోనిదే నని ప్రతినిధులు అంగీకరించారు. సరిహద్దు విభజన సందర్భంగా, ఈ స్తూపాన్ని ఏ దేశ భూభాగంలోనిదిగా పరిగణించాలనే విషయం గతంలో వివాదాస్పదంగా తయారయిన విషయం పాఠకులకు విదితమే.

కచ్ అవార్డు అమలు విషయమై గత మూడు రోజులుగా జరుగుతున్న సంభాషణలు నిన్నరాత్రి ముగిశాయి. భారత్ ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి డాక్టర్ కె. కృష్ణారావు నాయకత్వం వహించారు. పాక్ ప్రతినిధివర్గానికి అల్లాదీన్ నాయకత్వం వహించాడు.

తిన్న అభిప్రాయాలను మరో మూడు సమస్యలపైకూడా ప్రతినిధివర్గాలమధ్య అంగీకారం కుదిరింది.

ఇప్పటివరకు జరిగిన సరిహద్దు విభజన కార్యక్రమంపట్ల ప్రతినిధివర్గాలు సంతృప్తిని ప్రకటించాయి. దాదాపు 95 శాతం పీర్తిచర్చ్ పూర్తయింది.

మంత్రి పదవుల పెనుగులాట

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటన

భోపాల్, ఏప్రిల్ 7

సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వాన్ని కూల్చాయటంలోను, కాంగ్రెసు పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కీలక పాత్ర వహించిన ప్రగతిశీల విధాయక్‌దళ్ మంత్రి పదవులకై ఎటువంటి పేరాలు చేయలేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్‌శుక్లా తెలియచేశారు.

ఢిల్లీనుండి ఇక్కడికివచ్చిన అనంతరం వత్తికా విలేకరులతో మాట్లాడుతూ ప్రగతిశీల విధాయక్‌దళ్‌తో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుచేయగలమనే ధాగ్ధానంచేయటం జరిగిందని శ్రీ శుక్లా అన్నారు.

ఫ్యూడలిజం, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడాలనే సిద్ధాంతాల ప్రగతిశీల విధాయక్‌దళ్‌కు వున్నాయని ఆయన అన్నారు.

మంత్రివర్గ సహచరులను ఎన్నుకునేందుకు కాంగ్రెసు అధిష్టానవర్గం పూర్తి అధికారాలను యిచ్చిందా ? అని విలేఖరి ప్రశ్నించగా అధిష్టానవర్గం విస్పష్టమైన విధేశ సూత్రాలను ఏర్పాటుచేసిందని, ఆ సూత్రాల ప్రకారం తాను వ్యవహరించాలని శ్రీ శుక్లా అన్నారు.

రెండు నౌకల ఢీ

27 మంది జాడతెలియనిస్థితి

న్యూఆర్లీన్స్, ఏప్రిల్ 7

వరసగా వెళ్ళుతున్న మూడు నూనె నౌకలతో నేడు ఒక సరుకుల నౌక ఢీకొన్న ఫలితంగా సంభవించిన ప్రమాదంలోచిక్కుకున్న 27 మంది జాడతెలియలేదు.

ఈ ప్రమాదం మిస్సిస్సీ నది వంతెన క్రింద జరిగింది. వెంటనే ప్రేలుళ్లు, మంటలు వ్యాపించాయి.

నదిని దాటుతున్న పడవలు కొన్ని 25 మందిని రక్షించాయి. వారి శరీరంపై మంటల గాయాలు వున్నాయి,

జాడ తెలియనివాడు నైవాన్ నౌకకు చెందిన 51 మంది సిబ్బందిలోనివారు.

ప్రమాదం జరుగగానే వెంటనే వంతెనపై రాకపోకలను మూనివేశారు.

రెండు నూనె నౌకలు ప్రమాదం జరిగిన తక్షణమే నీటిలో మునిగిపోయాయి. నైవాన్ నౌకను వెంటనే మంటలు ఆలుముకున్నాయి.

జెక్ సమస్యపై పార్టీ జాతీయ సమితి తీర్మానం

శ్రీ యస్.కె. కృష్ణన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

గత ఆగస్టులో ప్రేగ్‌లో చెకోస్లావాకియాలో సోవియట్ సైన్యాల ప్రవేశాన్ని సమర్థించుతూ పార్టీ జాతీయసమితి ఆమోదించిన తీర్మానాన్ని క్రిందిస్థాయిలో అత్యధిక సంఖ్యాక సభ్యులు బలపరుస్తున్నారని, సమితి ఆమోదించిన తీర్మానాన్ని వ్యతిరేకులకు విడుదలచేస్తూ పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ యస్ కె. కృష్ణన్ చెప్పారు.

ఏ సమస్యపై అయినా పార్టీలో అభిప్రాయ భేదాలు వ్యక్తం కావటం సహజమేనని చెప్పాడు.

మేము ఏవిధమైన సిద్ధాంతాన్ని గురించి చర్చించలేదు, జెక్‌లో వాస్తవానికి సైన్యాల ప్రవేశాన్ని గురించి మాత్రమే చర్చించాము. వర్సల తర్వాత తీర్మానం ఆమోదించాం.

వత్తికలవారి ప్రశ్నలకు శ్రీ కృష్ణన్ జవాబు చెప్పుతూ పార్టీ నిబంధనావళి ప్రకారం ఒక సమస్యపై ఏ సభ్యుని కయినా యిష్టం వచ్చిన అభిప్రాయం కలిగివుండే స్వేచ్ఛ వుంది, కాని ఆ సమస్యపై పార్టీ ఒక నిర్ణయం తీసుకొన్న తర్వాత,సభ్యుడు దానికి కట్టుబడిపుండక తప్పదని స్పష్టంచేశాడు.

జెక్ సమస్యపై రెండు వత్తాలు తయారుచేసిన తర్వాత వచ్చిన పరిణామాలు పార్టీ ప్రస్తుతం తీసుకున్న వైఖరే సరైనదని రుజువు చేశాయని చెప్పారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల సమావేశాలు హేతరైన శ్రీ సర్దేశాయి, జెక్ సమస్యపై వివిధ దేశాల పార్టీల ప్రతినిధులతో చర్చలు జరిపారని అన్నాడు.

భారత కమ్యూనిస్టు పార్టీ అవలంభించిన వైఖరిని జెక్ పార్టీతో సహా కొన్ని పార్టీలు వ్యతిరేకించిన సంగతి యదార్థమేనా ? అని అడిగిన ప్రశ్నకు జవాబు యిస్తూ, తమ అంగీకారం గానీ, మాట మాత్రంగా గానీ ఎవరూ ఏమీ చెప్పలేదని అన్నాడు.

ఆతీయ సమితితో జెక్ సమస్యపై జరిగిన చర్చలో, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు, డాక్టర్ జెడ్. ఏ. అహ్మద్, యస్. కె. కృష్ణన్, డాక్టర్ అధికారి, మోహిత్ సేన్, శ్రీ రమేష్ చంద్ర పాల్గొన్నారని తెలిపారు.

భారత్‌కు, జపాన్ సహాయం

జపాన్ వాణిజ్య వేత్తల మెమొరాండం

టోక్యో, ఏప్రిల్ 7

దీర్ఘకాల ప్రయోజనాలదృష్ట్యా భారత్‌కు, జపాన్ సహాయంపై సమీక్ష జరపాలని జపాన్ ప్రభుత్వానికి ప్రముఖ జపాన్ వాణిజ్యవేత్తలు నేడు సమర్పించిన మెమొరాండంలో తెలియజేశారు.

ఆసియా ఖండ, అభివృద్ధిదేశాల సహాయం చెయ్యాలని జపాన్ వాంఛించే పక్షంలో, భారత్‌తో జపాన్ ఆర్థిక, రాజకీయ సహకారం తప్పనిసరిగా కొనసాగించాల్సి వుందని ఆ మెమొరాండంలో తెలియజేశారు. గత మాసంలో రెండు వారాలపాటు భారత్‌లో పర్యటించిన పారిశ్రామిక ఉన్నతాధికార సంస్థ ఆ మెమొరాండం సమర్పించింది.

తాము ఆశించిన దానికంటే, భారత్‌లోని భారీ పరిశ్రమలు, రసాయనిక పరిశ్రమలు బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని ఆ మెమొరాండంలో తెలియజేశారు.

భారత ఆర్థిక వ్యవస్థలో వ్రవాన లోపం వున్నట్లు భావించబడిన వ్యవసాయరంగం కూడా సీటిపారుదల ప్రాజెక్టుల విస్తరణతో బాటు, సంతృప్తికరంగా అభివృద్ధి చెందుతోందని ఆ మెమొరాండంలో తెలియజేశారు.

అది తన భవిష్యత్తులో ఆహారరంగంలో భారత్ వ్యయంపోషణం అవుతుందనికూడా తెలియజేశారు.

మేనేజ్‌మెంటులో సిబ్బంది పాత్ర

నష్టాల నివారణకు సిబ్బంది మహాసభ సూచన

కలకత్తా, ఏప్రిల్ 7

ప్రభుత్వ రంగంలోని మేనేజ్‌మెంటులో సిబ్బందికి కూడా భాగస్వామ్యం వుండాలని నేడు యిక్కడ ప్రభుత్వ రంగంలో పనిచేసే వారికి సంబంధించిన సిబ్బంది మహాసభ డిమాండ్ చేసింది.

ప్రభుత్వ రంగానికి పెద్దయెత్తున వస్తున్న నష్టాలనట్ల మహాసభ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నష్టాలకు ప్రధాన కారణం మేనేజ్‌మెంటులోని లోపాలేనని ఈ మహాసభ తీర్మానించింది.

రాష్ట్రాలలోనూ, కేంద్రం ఆజమాయిషీలోనూ వున్న సంస్థలలో పనిచేసే కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కార్మిక సంబంధాల యంత్రాంగం ఏర్పరచాలని ఈ మహాసభ మరో తీర్మానంలో పేర్కొన్నది.

నాగా రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన

కొహీమా, ఏప్రిల్ 8

రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ ఈ నెల ఆఖరులో రెండు రోజులపాటు నాగభూమిలో పర్యటిస్తారని తెలుస్తోంది.

ప్రవ్రథమంగా నాగా రాష్ట్రం ఏర్పడిన శతవార్ష దేశార్యాపూర్తి ఆ రాష్ట్రాన్ని పర్యటిస్తున్నారు.

రాష్ట్రపతికి స్వాగతం చెప్పుటకు దిమాపూర్‌లో పెద్దయెత్తున సన్నాహాలు చేస్తున్నారు.

రాష్ట్రపతి అస్సాంలోని కొన్ని ప్రాంతాలను, సీపాను దర్శించినతరువాత దిమాపూరు చేరతారని తెలుస్తోంది. అక్కడ ఒకబహిరంగ సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తారు. మంత్రివర్గ సభ్యులను కలుసుకుంటారు.

లారీ ప్రమాదంలో ఇద్దరి మరణం

గుంటూరులో

గుంటూరు, ఏప్రిల్ 7

ఈనెల 5 వ తేదీ మధ్యాహ్నం 2 గంటకు మిరపకాయల మార్కెటింగ్ యార్డుకు రెండు ఫర్లాంగుల దూరంలో చిలకలూరిపేట వైపు నుండి వస్తున్న లారీ చెట్టుకు గుద్దుకున్నది. చిలకలూరిపేట నుండి గుంటూరువస్తున్న ప్రయాణీకులు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు.

లారీ డ్రైవరుకు, క్లీనరుకు తీవ్రంగా దెబ్బలు తగిలినందున గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

లారీ నెంబరు ఏ. డి. టి. 234.మద్రాసు నుంచి హైదరాబాదుకు వెళ్తున్నది.

శాలూకా పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. (ఎ. వి)

తెలంగాణా పరిస్థితి అధ్యయనానికి

పార్లమెంటరీ కమిటీ నియామకం అవసరం

లోక్‌సభలో డాంగే సూచన; బ్రహ్మానందరెడ్డిపై

హక్కుల తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

తెలంగాణా పరిస్థితినిఅధ్యయనం చేయడానికి వెంటనే పార్లమెంటరీ కమిటీని నియమించాలని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ యస్. వీ. డాంగే నేడు లోక్‌సభలో అన్నారు.

తెలంగాణాపై పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయటంలోపే రాష్ట్రంలో ఆంతరంగిక వ్యవహారాలపై తోక్యం చేసుకోవడమేనని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటించారన్న వార్తపై బ్రహ్మానందరెడ్డిపై యస్. యస్. పి. పద్ధుడు శ్రీ మధులిమాయే తెచ్చిన సభాహక్కుల తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ డాంగే యీ విషయం చెప్పారు.

శ్రీ మధులిమాయే తీర్మానాన్ని లోక్‌సభ తిరస్కరించింది.

తెలంగాణా ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి అద్యతిని ఉత్తర్వు వుంది. దురదృష్టవశాత్తూ రాష్ట్రప్రభుత్వం,ప్రాంతీయ కమిటీ, గవర్నర్ వీరంకదు ఆర్థికంగా వెనుకబడిన యీ ప్రాంతంపట్ల తమ విధులను నిర్వహించలేక పోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి దాధ్యారాలైన పార్లమెంటు ఆ రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో విషమిస్తున్న పరిస్థితిని సమీక్షించడానికి హక్కు వుంది. రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలలో తోక్యం చేసుకొంటున్నామన్న ఉహాగానాలు అవసరంలేదు" అని శ్రీ డాంగే అన్నారు.

భారత ఆహార విషయంలో స్వయం సమృద్ధి?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఆహార విషయం స్వయం సమృద్ధిని సాధిస్తామనే ఆశ, దృఢ నమ్మకం వున్నదని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకటించిన వార్షిక నివేదికలో వుంది.

1967-68లో 956 లక్షల టన్నుల ఆహారాన్ని ఉత్పత్తిచేసి రికార్డు స్థాయిని చేరుకున్నాం, మన్నెన్నడూ లేని 166 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి జరిగింది. నూనె గింజలు, జనుము, వ్రత్తి ఉత్పత్తిలో బాగా బడిన యీ ప్రాంతంవట్ల తమ విధులను నిర్వహించలేక పోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి దాధ్యారాలైన పార్లమెంటు ఆ రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో విషమిస్తున్న పరిస్థితిని సమీక్షించడానికి హక్కు వుంది. రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలలో తోక్యం చేసుకొంటున్నామన్న ఉహాగానాలు అవసరంలేదు" అని శ్రీ డాంగే అన్నారు.

ఆహార విషయంలో స్వయం సమృద్ధి?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఆహార విషయం స్వయం సమృద్ధిని సాధిస్తామనే ఆశ, దృఢ నమ్మకం వున్నదని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకటించిన వార్షిక నివేదికలో వుంది.

1967-68లో 956 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తిచేసి రికార్డు స్థాయిని చేరుకున్నాం, మున్నెన్నడూ లేని 166 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి జరిగింది. నూనె గింజలు, జనుము, వ్రత్తి ఉత్పత్తిలో బాగా బడిన యీ ప్రాంతంవట్ల తమ విధులను నిర్వహించలేక పోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి దాధ్యారాలైన పార్లమెంటు ఆ రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో విషమిస్తున్న పరిస్థితిని సమీక్షించడానికి హక్కు వుంది. రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలలో తోక్యం చేసుకొంటున్నామన్న ఉహాగానాలు అవసరంలేదు" అని శ్రీ డాంగే అన్నారు.

తెలంగాణాకు పార్లమెంటరీ కమిటీ

కేంద్రం ఆయిష్టత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

తెలంగాణాకు పార్లమెంటరీ కమిటీని నియమించడం వాంఛనీయం కాదన్న కేంద్ర ప్రభుత్వాభిప్రాయంలో మార్పు లేదని తెలుస్తోంది.

ప్రధానికి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులకూ మధ్య జరిగిన సమావేశంలో తెలంగాణా పరిస్థితులను గురించి ఆనరికార చర్చలు జరిగాయి. తెలంగాణాకు పార్లమెంటరీ కమిటీని పంపే విషయంపై, జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్ ఈరోజున లోక్‌సభలో మరల చర్చ లేవదీస్తానని తలచబడుతోంది.

చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

కాసనసభ్యులు, కాంగ్రెస్‌వాదులు, తెలంగాణా ప్రజా సమితి సభ్యులతోను చర్చలు జరిపిన ఏమ్మట, ఒక ప్రకటన చేస్తూ డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణా సమస్యపై చర్చలు జరిపేందుకు గాను యీ నెల 10 న ప్రధాని ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి సమావేశంలో తాను పాల్గొంటానని ప్రకటించారు.

ఆహూతులందరూ న్యూఢిల్లీ చర్చల్లో పాల్గొనాలన్న అభిప్రాయం ఇక్కడ సర్వే సర్వత్రా వెల్లడైంది,

ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

గురువారంనాడు న్యూఢిల్లీలో జరగబోయే ఉన్నతస్థాయి చర్చలు పలవంత మవుతాయన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న యిక్కడ వెలిబుచ్చారు.

తెలంగాణా పార్లమెంటరీ కమిటీ

కేంద్రం ఆయిష్టత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

తెలంగాణాకు పార్లమెంటరీ కమిటీని నియమించడం వాంఛనీయం కాదన్న కేంద్ర ప్రభుత్వాభిప్రాయంలో మార్పు లేదని తెలుస్తోంది.

ప్రధానికి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులకూ మధ్య జరిగిన సమావేశంలో తెలంగాణా పరిస్థితులను గురించి ఆనరికార చర్చలు జరిగాయి. తెలంగాణాకు పార్లమెంటరీ కమిటీని పంపే విషయంపై, జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్ ఈరోజున లోక్‌సభలో మరల చర్చ లేవదీస్తానని తలచబడుతోంది.

చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

కాసనసభ్యులు, కాంగ్రెస్‌వాదులు, తెలంగాణా ప్రజా సమితి సభ్యులతోను చర్చలు జరిపిన ఏమ్మట, ఒక ప్రకటన చేస్తూ డాక్టర్ చెన్నారెడ్డి తెలంగాణా సమస్యపై చర్చలు జరిపేందుకు గాను యీ నెల 10 న ప్రధాని ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి సమావేశంలో తాను పాల్గొంటానని ప్రకటించారు.

ఆహూతులందరూ న్యూఢిల్లీ చర్చల్లో పాల్గొనాలన్న అభిప్రాయం ఇక్కడ సర్వే సర్వత్రా వెల్లడైంది,

ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

గురువారంనాడు న్యూఢిల్లీలో జరగబోయే ఉన్నతస్థాయి చర్చలు పలవంత మవుతాయన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న యిక్కడ వెలిబుచ్చారు.

దుర్గాపూర్ కాల్పులపై న్యాయ విచారణకు

శ్రీ ముఖర్జీ విముఖత

కలకత్తా, ఏప్రిల్ 7

తమ రాష్ట్రంలో ఈ మధ్య జరిగిన ఆల్పుల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని యిబ్బందులపాలు చేసేం దుకేనని చెప్పడం ప్రస్తుతం భావ్యంకాదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ నేడిక్కడ చెప్పారు.

ఇటీవల ఆల్పుల్లు జరిపిన పోలీసు కాల్పులు ప్రభుత్వాన్ని లొంగదీయ డానికాయని ఒక విలేకరి అడుగగా ముఖ్య మంత్రి సమాధానమిస్తూ, దురదృష్టవశా త్తు పోలీసు కాల్పులు జరిగాయి, దజువులేనంత ఎవరో ప్రభుత్వాన్ని కలవర పెట్టడానికి యీ అల్లర్లు చేస్తున్నారని చెప్పడం సరిగాదని అన్నాడు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో జరిగిన అల్లర్లపై ఏదైనా న్యాయ విచారణ ఉండా యని ప్రశ్నించగా, అలాంటిది అవసరమైనట్లు భావిస్తే తప్పని సరిగా విచారణకు అనుమతిస్తామని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

న్యాయ విచారణ జరపరాదు, ఎందుకంచే కాంగ్రెసు నాయకులు అదేవనిగా న్యాయ విచారణకు డిమాండ్ చేస్తున్నారు గాబట్టి అని శ్రీ అజయ్ ముఖర్జీ చెప్పారు.

కేరళలో టాక్సీ బాడుగల పెంపు

తిరువనంతపురం, ఏప్రిల్ 8

రాష్ట్రంలోని టాక్సీ బాడుగలను పెంచుతూ కేరళ ప్రభుత్వం నిన్న అధికార ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రకారం మైవరుతో సహా 6 గురు ప్రయాణం చేయగల టాక్సీ బాడుగను 50 పైసలకు పెంచారు. మీటింగ్ చార్జీని గంటకు ఒక్క రూపాయ వ్రకారం, రోజుకు 15 రూపాయలను మాత్రం వసూలు చేస్తారు, మైవరుతోసహా 7గురు ప్రయాణం చేయగల టాక్సీ బాడుగను రూ 75 పైసలకు పెంచారు. మీటింగ్ చార్జీని గంటకు 2 రూపాయల ప్రకారం రోజుకు 20రూపాయలు మాత్రమే వసూలు చేస్తారు.

సైగాన్ ప్రభుత్వ ప్రతిపాదనలకు వీత్కాంగ్ తిరస్కృతి

పారిస్, ఏప్రిల్ 7

పారిస్‌లో కొనసాగుతున్న వియత్నాం శాంతి సంప్రతింపుల్లో, సైగాన్ ప్రభుత్వం శాశ్వతంగా ప్రతిపాదించిన శాంతి ప్రతిపాదనను ఆతీయ విముక్తి సంఘటన ప్రతినిధి వర్గం నేడు నిరాకరించింది.

దక్షిణవియత్నాంలో ఒకసారి శాంతి స్థాపన ముద్దరించిన ఒడిశే, అంతర్జాతీయ కంట్రోలు క్రింద సార్వత్రికఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధపడతామని అందులో వీత్కాంగ్ పాలొన సైగాన్ ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తామని చెప్పుకున్నాడు.

దీర్ఘకాలంగా అమెరికా ఏసైగా శే వల్లిస్తూ వస్తూంటే వాటినే సైగాన్ ప్రభుత్వం కూడా వల్లించుకోంది తప్ప వేరు కాదని, యిందులో కొత్తేమీ లేదని సైగాన్ శాంతి ప్రతిపాదన లపై ఆతీయ విముక్తి సంఘటన నేడు స్పష్టం చేసింది.

ట్రక్కు ప్రమాదంలో నలుగురి మృతి

14 మందికి తీవ్రమైన గాయాలు

అంబర్‌పూర్, ఏప్రిల్ 8

బల్లి, మీర్జాపూర్ రోడ్డులో దెవాకి గ్రామంవద్ద జరిగిన ట్రక్కు ప్రమాదంలో నలుగురు మరణించారని, 14 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయని ఈ రక్కు డ్రైవరు అందిన వార్తలవల్ల తెలుస్తోంది.

నింపగా ప్రయాణీకులున్న ఈ ట్రక్కు రోడ్డు పక్కనున్న చెట్టుకు ఢీకొన్న వలి తంగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. గాయాలు తగిలినవారిని వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదంగా వున్నట్లు తెలుస్తోంది.

సూయజ్ వెంటు తిరిగి పోరాటం

ఈజిప్టు ఇజ్రాయిల్ దళాలపిరంగికాల్పులు

హెల్ అవీవ్, ఏప్రిల్ 8

జోర్డాన్ తీరపట్టణమైన అకాబా మీద ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు దాడిచేసిన కొలది నిముషాలకు సూయజ్ వెంట గల ఇజ్రాయిల్ స్థావరాలపై ఈజిప్టు ఫిరంగి దళాలు కాల్పులు జరిపాయని టెల్ అవీవ్ రేడియో ప్రకటించింది.

పోరాటం కొనసాగుతున్నట్లు ఈ ప్రకటన తెలిపింది కాల్పులు మొదట సూయజ్ కాల్వ దక్షిణ కొనవ ప్రారంభమయి, వెంటనే ఉత్తరం వరకు వ్యాపించాయి.

గత నాల్గురోజుల్లో ఫిరంగి పోరు జరగటం ఇది నాల్గవసారి. ఏప్రిల్ 4వ తేదీన 2 గంటలు కీకర సమరం జరిగింది. ఆ పోరాటంలో సూయజ్ వట్టణానికి, ఈజిప్టు సూనె టాంకర్లకు నష్టం సంభవించింది.

జోర్డాన్‌పై ఇజ్రాయిల్ విమానాల దాడి

ఇద్దరు పౌరుల మృతి

అమ్మాన్, ఏప్రిల్ 8

జోర్డాన్ పొరప్రాంతమైన అకాబా ఓడరేవుల ప్రదేశంలో రెండు ఇజ్రాయిల్ జెట్ విమానాలు నేటి ఉదయం జరిపిన దాడివల్ల ఇద్దరు పౌరులు మరణించారు, తొమ్మిది మంది గాయపడ్డారు.

దాడిలో రాకెట్లు ఉపయోగింపబడ్డాయి.

టౌన్ బస్సు, ఒక గృహం పూర్తిగా భూస్థాపితమయినాయి. 12 గృహాలు పీటలు వారాయి.

శ్రీ కరుణానిధికి స్వల్పగాయాలు

వేదిక కూలిన సందర్భంగా

కోయంబత్తూరు, ఏప్రిల్ 8

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి కాలికి స్వల్పంగా గాయాలు తగిలాయి. ఆయన 8 అడుగుల ఎత్తునున్న వేదికపైనుండి ఒక రోడ్డును ప్రారంభించే ఉత్సవంలో మాట్లాడుతుండగా వేదిక కూలిపోయిన కారణంగా ఆయన కాలుకు చిన్న సాయంత్రం స్వల్పగాయాలు తగిలాయి.

ముఖ్యమంత్రి, మరో ముగ్గురు మంత్రులు కలసి వేదికపై ఆసీనులైన వెంటనే ఒక పెద్ద గాలివీచి వందిరి తుడిచిపోయింది. ఈ పెద్ద వేదిక ఆహ్వానితులందరికి ప్రాణభయాన్ని కల్గిస్తుండగా ముఖ్యమంత్రి వారిని అక్కడ నుండి వెళ్ళిపోవలసిందిగా కోరారు.

అదే సమయంలో విద్యుద్దీపాలు ఆగిపోయింది. లైట్లు లేవు. సభ అంతా కటిక చీకటిలో వుంది. చిన్నకొప్పర, జీపులుట్రైవర్లు సులైట్లు వందిరికిపైగా వ

18 కోట్ల ఎకరాల్లో మేలురకం విత్తనాలు

4వ ప్రణాళికలో వినియోగించాలని కేంద్ర వ్యవసాయశాఖ పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

నాల్గవ ప్రణాళికా కాలంలో హెచ్చు రాబడినిచ్చు రకాలతోపాటు మేలురకం వంగడాలను వాడే పథకం క్రింద 180 మిలియన్ల ఎకరాల భూమిని సాగుచేస్తారని వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. పటేల్ నేడిక్కడ చెప్పారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యాన నాలుగు రోజులపాటు జరిగే విత్తనాల ఉత్పత్తిదారుల వదస్సును ప్రారంభిస్తూ పైవిషయం చెప్పారు.

18 దేశాలనుండి వచ్చిన వంగడాల అభివృద్ధి వంశాల సభ్యులతో పాటు 100 మంది విత్తనాల నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. వీరు వంగడాల ఎగుమతి-దిగుమతిని చర్చిస్తారు.

హెచ్చు నాణ్యతగల, విజయవంతమైన విత్తనాలను ఉత్పత్తిచేయటం, పంపిణీ చేయడంపై అనేకపత్రికలు ఇక్కడ రూపొందించబడతాయి. మధ్య, స్వల్పకాలిక రకాలను కూడా చర్చిస్తారు.

హెచ్చు నాణ్యతగల విత్తనాలను, ఎన్నిక చేయబడ్డ రైతులు విత్తనాల కంపెనీలు, సహకారసంస్థలు, పంచాయతీలు అమ్మడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని శ్రీ పటేల్ చెప్పారు.

విత్తనాలను విత్తటీయడం, ఏరడం సౌకర్యాలుకూడా ఏర్పరిచి ఎరువతాయి.

'తోయా' విత్తనాల అభివృద్ధి సంస్థ 56,000 టన్నుల హెచ్చు రాబడిచ్చు రకాలను ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేయబడింది.

హెచ్చు రాబడినిచ్చు రకాలనేకాకుండా ఇతర రకాలనుకూడా అభివృద్ధి చేయడానికి విత్తనాల పరిశోధనకోసంకూడా ఒక ఏర్పాటు చేయాలని జాతీయ విత్తనాల అభివృద్ధిసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి.ఎన్. చాగీ చెప్పారు.

విత్తనాల పరిశ్రమ ఇప్పుడు రెండవ దశలో వున్నదని ఆయన చెప్పారు.

నత్రజని వాడకం పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఎరువుల ఉత్పాదకతలో నత్రజని వాడకం 1967-68 లో 3.10 లక్షలటన్ లు దాటిందని, 1968-69 లలో 14 లక్షల టన్నులకు పెరిగినట్లు అంచనావేయబడింది. 68-69 సాంవత్సరిక వ్యవసాయశాఖ నివేదికలో యీవిషయం వెల్లడైంది.

వాస్తవ ఎరువుల వినియోగం మూడు లక్షల ముప్పదిరెండు వేల టన్నుల నుండి నాలుగు లక్షల టన్నులకు. పోటాష్ ఎరువుల వినియోగం లక్ష వెయ్యిరెండు టన్నుల నుండి లక్ష ఎనభైవేల టన్నులకు పెరిగాయి.

ఎరువులపై పెట్టుబడులు, రుణాలు కూడా గుర్తింపబడినంతగా పెరిగాయని నివేదిక తెలుపుతోంది.

హెచ్చు దిగుబడి నిచ్చు విత్తనాలఉత్పత్తిలలో కూడా చెప్పుకోదగిన అభివృద్ధి చూపబడింది.

స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక రుణాలు 65 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. జాతీయ పంట సంస్థకు కాపలసిన 40 కోట్ల పెట్టుబడిని కమర్షియల్ బ్యాంకులు పూర్తి చేయవచ్చు.

1968-69 లలో 2,46,000 ఏంపుపెట్లు, 76,000 గొట్టపు బావులు, 2000 రాష్ట్రీ ప్రభుత్వ ఆధీనత్యం క్రిందవున్న గొట్టపు బావులకు ఆవకాశం కల్పించినట్లు అంచనా వేయబడింది.

వ్యవసాయ పనిముట్ల విషయంలోకూడా అభివృద్ధి జరిగిం . అదే సంవత్సరంలో ట్రాక్టర్ల వాడకం 80 వేలనుండి 90 వేలకు పెరిగింది.

ఢిల్లీ కార్పొరేషన్ తిరిగి జనసంఘ్ వశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఢిల్లీ కార్పొరేషన్ మేయర్‌గా శ్రీ హన్స్ రాజ్ గుప్తా (జనసంఘ్) డిప్యూటీ మేయరుగా శ్రీ బలరాజ్ ఖన్నా (ఆ. స) నేడు మూడవసారి ఎన్నికైనారు. ఆ సంఘ్ సభ్యులకు 57 ఓట్లు రాగా, కాంగ్రెసు అభ్యర్థులకు 45 చొప్పున ఓట్లు వచ్చాయి.

ప్రొగ్రెసివ్ గ్రూపు అభ్యర్థులుగా పోటీ చేసిన శ్రీ సూరజ్ సింగ్, శ్రీ బ్రైవకాష్ గోయెల్‌లు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. కాంగ్రెసు తరపున శ్రీమతి కోహలియా మాలిక్ పేయరు ఎదుటి. శ్రీ అబ్దుల్ సత్తార్ డిప్యూటీ ఎన్నికకి పోటీచేసి 45 ఓట్లు వచ్చి ఓడిపోయారు.

సింగపూరు ప్రభుత్వంతో శ్రీ మురార్జీ చర్చలు

సింగపూర్, ఏప్రిల్ 7

భారత ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ సింగపూర్ ప్రభుత్వ నాయకులతో నేటి ఉదయం చర్చలు ప్రారంభించారు. శ్రీ మురార్జీ రెండురోజులపాటు యీ దీవిలో ఎక్కటింద దానికి గతంత్రి యిక్కడకు చేరారు.

శ్రీ మురార్జీ సింగపూర్ ఏదేశాంగమంత్రి శ్రీ ఎస్. రాజరత్నంతో 45 నిమిషాలు, సింగపూర్ ఆర్థిక మంత్రి శ్రీ గోబింగ్ స్వీతో 1 గంటకుపైగా చర్చలు జరిపారు.

భారత రాయబారి శ్రీ ప్రేమ్ భాటియా, భారత ఆర్థికశాఖ కార్యదర్శి డాక్టర్ బి. శివ. పాటిల్‌లు శ్రీ మురార్జీతో పాటు చర్చలలో పాల్గొన్నారు. సమావేశానంతరం శ్రీ మురార్జీ పత్రికల వారితో మాట్లాడుతూ చర్చలు సాధారణంగానే జరిగాయి. అయితే ఎలాంటి ప్రత్యేక సమస్యను కూలంకషంగా చర్చించలేదని చెప్పారు.

సామ్రాజ్యవాదుల కుట్రలు

ప్రవదా హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 7

కమ్యూనిస్టు దేశాలమధ్య గల సంబంధాలను బలహీన పరచేందుకు పాశ్చాత్య దేశాలు తమ ఎత్తుగడలను ఒక పద్ధతిలో ముమ్మరం చేస్తున్నాయని నేడు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావదా ఒక హెచ్చరిక చేసింది.

సోవియట్ యూనియన్ ధృవీకరించిన విధానాన్నుండి అతిగా గాడితప్పిన ఏ కమ్యూనిస్టు దేశంలో అయినా, తోక్యం చేసుకోడానికి సోవియట్ యూనియన్‌కు హక్కులని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ఎత్తిక ప్రావదా తెలియజేసింది.

తెకొస్లొవేకియా, పోలెండు, హంగారీలను పాశ్చాత్య సామ్రాజ్యవాద యద్దోన్మాదులు తమ కుట్రలకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

ఎప్పటికప్పుడు విడతీయడానికి, అభివృద్ధి విరోధులు నేడు తీవ్ర జాతీయతను ఒక పాదనంగా వినియోగించుకుంటున్నారు.

నూతన సామాజిక విధానంపట్ల ప్రజలకు గల ప్రగాఢ ఆసక్తిని వక్రదారులు పట్టించేందుకు తాము జరిపే యత్నాలు వ్యర్థకాక తప్పవని తెలుసుకోవడంతో సోషలిస్టు దేశాల మధ్య చీలికలు తేవడం సామ్రాజ్యవాదులు తమ లక్ష్యంగా పెట్టుకున్నారు, ఆ ధ్యేయం తోనే వారు సోషలిస్టు దేశాలమధ్య అనవసర కాలను, అవిశ్వాసాలను పెంపొందించి, వాటిని వేడుచుని, ఒకదానితరువాత ఒకదానిగా వాటి కుత్తుక నులుమాలని ప్రయత్నిస్తున్నారు.

సోషలిస్టు నిర్మాణం, లేక ప్రపంచ అభివృద్ధి సమస్యల అవగాహనకు సంబంధించిన సమిష్టి మార్క్సిస్టు-లెనిన్ సిద్ధాంత మే జాతీయవాదం వైపు మొగ్గడానికి దారితీస్తుందని తెలియజేసింది.

ఉద్యోగ నియామకం వయో పరిమితి హెచ్చింపు

హైదరాబాద్, ఏప్రిల్ 6

ప్రభుత్వ ఉద్యోగాలలో చేర్చుకునే వయోపరిమితిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 28 సంవత్సరాలకు పొడిగించబడింది.

వయో పరిమితి 25 సంవత్సరాలైన, 28 సంవత్సరాలు కన్నా తక్కువ వున్న కొన్ని కేటగిరీల ఉద్యోగాలకు మాత్రమే ఈ సడలింపు వర్తిస్తుంది.

లోయర్ డివిజనల్ క్లర్కులకు, టైపిస్టులు, టైపిస్టులకు సంబంధించి పబ్లిక్ సర్వీసు కమీషన్ ను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఉద్యోగాలలో చేర్చుకునే అధికారాలను జిల్లా కలెక్టర్లకు వప్పగించింది.

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణా ప్రాంతంలో 200 ఉద్యోగాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం విషయం పాఠకులకు విదితమే. ఏ కొద్ది నిర్ణయానికి వ్యతిరేకంగా లేకుండా ఈ ఉత్తర్వులవలన అదనం కల్పించబడే ఉద్యోగాలలో తెలంగాణా ప్రాంతంవారినే చేర్చుకునే అవకాశం కలుగుతుంది.

వ్యవసాయ అప్పులకు రు. 550 కోట్లు 1968-69 లో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

సహకార సంస్థలకు 1968-69 లో రు. 550 కోట్లు వ్యవసాయ అప్పులు నిమిత్తం యివ్వబడుతాయని ప్రకటించబడుతున్నది. ఇందులోనుండి రు. 450 కోట్లు స్వల్ప, మధ్య కాలిక అప్పుల నిమిత్తం మిగతా రు. 100 కోట్లు దీర్ఘకాలిక రుణాలకింద మంజూరు చేస్తారు.

రైతులకు శీఘ్రమైనమద్దతుద్వారాఅప్పులు యివ్వటం వల్ల వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధికి తీసుకున్న చర్యలను సహకార మంత్రిత్వశాఖ ప్రకటించిన వార్షిక వివేదికలో పేర్కొన్నది.

1968-67 లో ప్రాథమిక సహకార వరపతి సంఘాలకు రు. 386 కోట్లు అప్పులు యిచ్చాయి. వీనిని 1967-68 లో రు. 405 కోట్లకు పెంచారు. 1968-69 లో వీనిని రు. 450 కోట్లకు పెంచాలని అనుకుంటున్నారు.

భూతనఖా బ్యాంకులకు 1966-67 లో రు. 58 కోట్లు, 1967-6 లో రు. 88 కోట్లు యిచ్చారు, 1968-67 లో రు. 100 కోట్లకు పైగా యివ్వబడుతాయి.

ఎయిర్ ఇండియా సమ్మె సన్నాహం

ఉద్యోగుల సంఘం నాయకుని వెల్లడి

కలకత్తా, ఏప్రిల్ 7

భారత ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా విమాన బలగాల ఉద్యోగుల సంఘ సభ్యులు ఏప్రిల్ 25 న సార్వత్రిక సమ్మె జరపడానికి నిశ్చయించినట్లు యూనైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోని పబ్లిక్ రంగ ఉద్యోగుల సమస్యను కమిటీ అధ్యక్షులు శ్రీ ఓ. ఎ. ఓమూ ఎత్తిచూపారాతో నేడు చెప్పారు.

ఈ మేరకు మార్చి 25,26 లలో జరిగిన యూనియన్ కార్యనిర్వాహకవర్గసమావేశంలో సమ్మె చేయడానికి నిర్ణయించబడింది. పబ్లిక్ రంగంలోని ఉద్యోగుల సదస్సు నేడు సమ్మె చేయడానికి తీరము చేరింది

సమ్మె నోటీసులు ఆయామేజ్‌మెంట్లకు ఏప్రిల్ 10 వ తేదీన పంపబడతాయి. సైలట్లు ఇంజనీర్లతో సహా 13 వేల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఏప్రిల్ 16 న పార్లమెంటు ముందు వివిధ పైమాశికోద్యోగుల ప్రతినిధులు ఎదుర్నన ఆందోళన చేయనున్నారు.

అసాం సవరణ బిల్లుపై తిరిగి చర్చ

ఏప్రిల్ 15న ఓటింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

అస్సాం పునర్వ్యవస్థీకరణపై రాష్ట్రాంగ సవరణ బిల్లును వచ్చే గురువారంనాడు లోక్‌సభ చర్చిస్తుంది చారిత్రిక మెఘాలయ రాజ్యం దుగత నెలలో ఈ బిల్లు లోక్‌సభ ఆమోదాన్ని పొందులేక పోయింది.

పార్లమెంటరీ వ్యవహారాల కమిటి 24 వ నివేదికను ప్రకటిస్తూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ వై రఘురామయ్య ఈ బిల్లుపై ఓటింగు ఏప్రిల్ 15 న జరుగుతుందని చెప్పారు.

జబల్‌పూరులో యూనివర్సిటీ పరీక్షలు వాయిదా

జబల్‌పూర్, ఏప్రిల్ 7

పోలీసులకు ఉద్యోగస్థులకు మధ్య జరిగిన ఘర్షణలో అనేకమందికి గాయాలు తగిలిన కారణంగా నేటినుండి రాబోవు ఏప్రిల్ 12 వరకూ వాయిదా వేయబడ్డాయి, పరీక్షల తేదీలను త్వరలో ప్రకటిస్తారు.

పట్టణంలో ప్రజాజీవితం పూర్తిగా స్తంభించి పోయింది. దుకాణాలు, విద్యాసంస్థలు మూసివేయ బడ్డాయి. పరీక్షలు వాయిదా వేయమని 600 మంది విద్యార్థులు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని బంగాళావద్ద ప్రదర్శనజరిపారు.

నేటి ఉదయం ఒకయు కాం. విద్యార్థి మృతి చెందిన సందర్భంగా కొమ్ము పరిశీలనాయిదా వేయాలని, కొందరువిద్యార్థుల కోరారు.

పీరి డిమాండ్ అంగీకరించబడేవరకు మిగతావారు కూడా పరీక్షలు వాయిదా వేయాలని కోరారు.

పైన ఛాన్సలర్ బంగళావద్ద విద్యార్థులు పోలీసులతో ఘర్షణకు దిగారు. విద్యార్థులు పెద్దరాళ్లు బంగళా మీద రాళ్ళు విసిరారు. బంగళా కొంత నష్టపడింది. కొద్ది మంది పోలీసులకు గాయాలు కూడా తగిలాయి.

12 వ తరగతి పైన్సు పరీక్ష లు జరుగుచున్నచోటికి విద్యార్థులుమళ్ళి గుంపులు చేరారు. ఆయితే పోలీసు లు ఆక్కడికి వచ్చినవారిని చెదరగొట్టారు తర్వాత పరీక్షలు మధ్యలో వాయిదా వేయబడ్డాయి.

ఈ సంఘటనలు జరిగాక, పట్టణంలో అనేకచోట్ల గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది. పోలీసులు ప్రజాన పీఠంలో వహరాచేస్తున్నారు.

చైనాలో శిక్షణపొందిన నాగాల సంచలనం

ఇంఫాల్, ఏప్రిల్ 7

అజ్ఞాత నాగా ప్రభుత్వ కార్యదర్శి హోవాలువున్న ఎనలర్ మొవు నాయకత్వం కింద పున్న 500 మంది చైనాలో శిక్షణ పొందిన నాగాలు ఎగువ బర్మాలోని మిచ్చి గ్రామంలో వున్నట్లు ప్రత్యక్షసమీపవర్గాలద్వారా తెలియవచ్చింది.

శ్రీ మొవు ప్రత్యేక కార్యదర్శి. దట్ నెంబరుతో వూపిన 10 మంది నాగాలు ఉఖ్రుల్ గ్రామం గుండా మైబుంగాంవో గ్రామం చేరి దాన్ముంటున్నట్లు తెలిస్తోంది. అజ్ఞాత నాగా ప్రభుత్వకమిషనర్ వీరి ఆహ్వానంపై తానికి కొంతమంది నాగాలను ఉఖ్రుల్ ప్రాంతానికి ఎంపినట్లు తెలుస్తోంది.

అజ్ఞాత నాగాల విదేశాంగ కార్యదర్శి ఇప్పుడున్నా మణిపూర్‌లోని సోమ్రూల్ ప్రాంతంలో వున్నట్లు తెలియస్తున్నది.

తెలంగాణా ఆందోళన : కాంగ్రెసు ముఠా తగాదాలు

ప్రధానికి రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుల మెమొరాండం: బ్రహ్మానందరెడ్డి రాజీనామాకై డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందనీ, నేడు కాంగ్రెసులో విచ్ఛిన్నత, ముఠా తగాదాలు పెచ్చుపెరిగి పోయాయనీ, ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు అది ప్రధాన కారణమనీ ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు రాజశేశ్వరరెడ్డి, రావి నారాయణరెడ్డి, రాజబహదూర్ గౌడ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి యిచ్చిన మెమొరాండంలో సృష్టం చేశారు.

ప్రజా విశ్వాసం కోల్పోయిన బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గం రాజీనామా యివ్వాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి రాజీనామాయిస్తేగాని తెలంగాణా సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు కాంగ్రెసులో ఏర్పడిన అనైక్యత, ముఠా తగాయిదాలు ప్రధాన కారణం.

ప్రధానమంత్రి తక్షణం నిర్ణయం తీసుకోవాలనీ ఆలస్యం అయితే, నేడు చేసిన సరియైన నిర్ణయం, తర్వాత ఎవరికి రాకుండా పోతుందనీ వారు తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వం ఎవరికి రాకుండా పోయిందనీ, పరిపాలన లేకుండా పోయిందనీ ఆ మెమొరాండంలో తెలియజేశారు. తెలంగాణాపు జరిగిన అన్యాయాలు విభజన వల్ల పరిష్కారం కావనీ, అంతే కాక మరిన్ని కొత్త సమస్యలు, కొత్త నష్టాలు తెలంగాణా ప్రజలకు ఎదురౌతాయనీ కమ్యూనిస్టుపార్టీ దృఢంగా అభిప్రాయపడుతున్నట్లు తెలియచేశారు.

ఆంధ్రదేశ్ ఐక్యతను ప్రాతిపదికగా చేసుకుని, రాజకీయ పరిష్కారంకోసం రక్షణ ఫోం ఆంధ్రోక్తి చేస్తున్నామని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వేసర్వత్రా అన్యాయాలకు చిహ్నంగా అసహ్యించుకోబడుతోంది

తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలకు తానే కారణమని అంగీకరించే ధైర్యం కాని, ఆ అన్యాయాల పరిష్కారానికి పై చేతనే రాజకీయ చర్యలు తీసుకునేందుకు తగిన నేర్పు కాని, వనరులుకాని రాష్ట్ర ప్రభుత్వానికిలేవు.

ముఖ్యమంత్రి అప్పుడప్పుడు చేసిన ప్రకటనలు వాటికి తగిన రాజకీయ పరిష్కారాన్ని ఆదరణ యోగ్యమైన చర్యలను ఆమలు జరుపలవి వాంఛనీయం లేని దృఢపరిస్తున్నట్లు ఆ మెమొరాండంలో తెలిపారు. ఆడోదాలా సాధారణమైన విషయ మన్నట్లు శాంతిభద్రతల నిర్వహణకు పోలీసు బలంపైనే ఆధారపడాలని ఆశిస్తున్నారని తెలిపారు. ఆనలు యీ ప్రభుత్వం వుండడమే ప్రజలకు కోపకారణంగాను, తెల్సుకోబోతోందని అంటున్నారు.

"ముల్కి వివాదంపై" సుప్రీంకోర్టు తీర్పు అయోమయ పరిస్థితిని సృష్టించింది. ది ఆ పరిస్థితి రాష్ట్రాంగ సవరణ ఒక్కటే పూర్తిచేయగలుగుతుంది." ప్రాంతీయ పాడు.

భారత దేశంలో 57 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

దేశంలో కుటుంబ నియంత్రణ పథకం క్రింద 57 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబనియంత్రణశాఖ వైట్ మంత్రి డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ నేడిక్కడ చెప్పారు.

అంతర్జాతీయ సంస్థ భారత విభాగంవారు ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ డాక్టర్ చంద్రశేఖర్ ఆపరేషన్ చేయించుకున్న 57 లక్షల మందిలోను 80 శాతం మగవారు, 20 శాతం ఆడవారు వున్నారన్నారు.

వేదాపు 20 లక్షల బావు ధారణ యడం జరిగింది. కుష్ఠరో, మంచివీడు, మంచి ఆహారం తీసుకోవడంవల్లనే ఒకరకాతి లేక దేశం ఆరోగ్యకరంగా వుంటుందని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

కుష్ఠమైన పోషక పదార్థాలు కరిగిన ఆహారం దొరకపోయిన కారణంగా 80 శాతం ప్రజలు మరణిస్తున్నారు. వరికి కుష్ఠమైన వీరి దొరకక మరో 30 శాతం పారిశుద్ధ్యలోపం లేనందువల్ల 30 శాతం మరణిస్తున్నారని ఆయన అన్నాడు.

ఈ యిబ్బందులన్నీ అధిగమించితే, డాక్టర్లతోను, ఆస్పత్రులతోను, నర్సులతోను అవసరముండదని ఆయన చెప్పారు.

కలకత్తాలో కార్మికులపై ఫ్యాక్టరీ కాపలాదళం కాల్పులు

నలుగురి మరణం

కలకత్తా, ఏప్రిల్ 8

ఇక్కడికి సమీపంలోని కాస్సిపూర్ ఆయుధాల ఉత్పత్తి ఫ్యాక్టరీ భద్రతా దళం నేడు కార్మికులు జరుపుతున్న నలుగురు కార్మికులు చనిపోయారు. విద్యుత్ సమయానికి కొద్దిగా ఆలస్యంగా వచ్చిన కార్మికులను భద్రతాదళం విరోధించినపుడు ఈ ఘటన జరిగింది.

తిరిగి వెళ్ళిపోయేందుకు కార్మికులు నిరాకరించారు. ఆందువల్ల ఆక్కడ గుమి కూడిన కార్మికులను చెదిరిపోవడానికి రక్షక భటులు ఆజ్ఞాపించారు. వారు నిరాకరించిన పదిరిగా 10 రౌండ్ల కాల్పులు జరిపినట్లు తెలియజేస్తున్నారు.

మంగళగిరి ఫిర్కా గ్రామోద్యోగుల సమ్మె

మంగళగిరి, ఏప్రిల్ 8

మంగళగిరి ఫిర్కాకు చెందిన గ్రామోద్యోగులు 64 మంది, గ్రామసౌకర్యం 128 మంది తమ-సంఘం-15-3-69న చేసిన తీర్మానాన్ని కట్టుబడి సమ్మె కొనసాగిస్తున్నారు.

తాలూకా గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ వెంకట్రామారెడ్డి, కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ. శ్రీ వెంకటరంగారెడ్డి నిన్న ఏర్పాటైన వర్కటంలో సమ్మె కొనసాగుతున్న పరిస్థితిని సమీక్షించారు.

కేడియో

గురువారం ఏప్రిల్ 10

శక 1890 ★ చైత్ర 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు: 6.10 భక్తిరంజని: కనకదాసు స్తోత్రం: 6.40 ఆం. వా: 6.45 సుకి ముక్తావళి: 6.50 పాలం పనులు: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ (నీలిమన్ను కు); 7.30 సంస్కృత పాఠము: 7.45 సుబ్బ సంగీత్; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వల్లూరి విఠల్‌రావు: వేణువు: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 విందుమూరి లక్ష్మీ: 1.30 ఆం. వా: 1.40 పసిడిపంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార పరిషాలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉద్యానో కార్యక్రమం: (హైదరాబాద్ కడియలు మూత్రము): 6.25 పిల్లలపాటమాలకు: 6.30 గ్రామలక్ష్మీ: 7.00 తె. వా: 7.15 పువ్వాడ కాలేజీ ఎకనోమిక్స్ అసోసియేషన్: 7.30 లలిత సంగీతం-ఎ. వి. నాగిత: 7.45 అంగ్లవార్తలు: 8.00 మీరు కోరిన పాటలు: 8.15 విరియని వృత్తం: 8.30 జానపదవాద గేయాలు: 8.45 హిం: వా: (కడప: విశాఖ ఎట్టణాలు మూత్రము): 9.00 ఆ వా: 9.15 గీతమాలిక: 9.30 అభిధారక రూపక కార్యక్రమం - తిర్తంకర్ మహావీర్: 10.00 బి. ఆర్. సి అయ్యంగార్: 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

వనిచారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 ఆం. వా: 6.45 సుగం సంగీత్: 7.00 బిజల్ ముఖర్జీ - నీతార్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్: 2.10 ఉ. వా: 2.20 శాస్త్రీయసంగీత్: 2.50 సుగం సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 సుబ్బ సంగీత్: 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 వాద్యసంగీతం: 8.35 ఈ రోజు ప్లార్మెంటులో: 8.45 హిం. వా: 9.00 చిత్రవాణి: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 బిమల్ ముఖర్జీ - నీతార్: 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి. ఎన్నిక తిమ్మరై పాడగార్: 7.30 చెంచై వైద్యనాధ భాగవతార్. ఎం. ఎస్. గోపాలకృష్ణన్ - వయొలిన్, టి. వి. గోపాలకృష్ణన్ - మృదంగం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

(211.3 (మీ 1420 కి. సై.)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 ఆం వా: 1.40 పాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 6.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ తెయిదిగీత్: 7.30 మహిళాసందరి: శ్రీల కార్యక్రమము: 7.00 తె. వా: 7.10 సంగీతమంజరి: 7.30 వాద్యసంగీతం: 7.45 చిత్రవాణి: 8.15 రేడియో వార్తావాహిని డి. రిలే: 8.25 ఆంధ్ర: 8.35 ఈ రోజు ప్లార్మెంటులో: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 ధ్రిల్ నుండి రిలే: 9.30 ఎమ్. ఎ. కల్యాణ కృష్ణ భాగవతార్ తె. ముత్తులక్ష్మీ: వీణా యిశం: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

జూమారబ్

కష్టనివారణకు ఓ చక్కటి మార్గం

జూమా ఆయిల్ - జూ. ఆనాహిల్ తయారీదారు అయిన భారత మైనాకు

ఆమ్‌సా పో. బాక్స్ 518 ముద్రాస్-3 పో. బాక్స్-16460 హైదరాబాద్-15

టెండరు నోటీసు

మంగళగిరి గ్రామ పంచాయతి (గుంటూరుజిల్లా)

మంగళగిరి గ్రామపంచాయితీ తాలూకు యీ దిగువనసలు చేయుటకు పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి యీ దిగువ పంతకము చేయబడిన వారిచేగాని వారివల్ల అధికారము పొందినవారిచేకాని ది. 17-4-69 వ తేదీ సాయంత్రం 3-00 గంటల వరకు సీల్డు కెండర్లు తీసుకొనబడి ఆదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన కెండరుదార్ల సమక్షమున కెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించని కెండరు వినాకరింపబడును. కెండరు వరతులు పగైరా యితర వివరములు ఆఫీసు వారిచేయు కాంముల తెలుసుకొన వచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	కెండరు ధరావత్తు
1.	7 వ వార్డులో కాకుమాను సుబ్బమ్మచే దానము చేయబడిన స్థలంలో దాని నీయించుట	రు. 4500/-	225-00
2.	5 వ వార్డులో ఎల్లిక్ వాయిభాగొత్తి కట్టుట	3200/-	160-00
3.	1 వ వార్డు త్రివేణి వీధిలోని దాకిక పశ్చిమ్ముదెయ్యిగట్టుట	1000/-	50-00
4.	4 వ వార్డులో అవ్వాను వెంకటకోటి యి టిండి దాన్ని సుబ్బరాయుడు ఇటీవరకు తాపర్తు పేయుట	4000/	200-00
5.	5 వ వార్డు తె. వెంకట్రెడ్డిన్ను ఇంటివద్ద దాపలాకు తీయుట	130/-	6-50
6.	1 వ వార్డు ధూర్ సాహెబ్ ఇంటిదండి లంకాలొర్తు మరుకు దిబ్బిస్‌కొర్తు వేయుట	250/-	12-50
7.	1 వార్డు వంతెన దగ్గరనుండి తాటికోయం కొండవరకు రబ్బిష్ రోడ్డువేయుట	3500/-	175-00

యి. రామిరెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

యన్.రంగారావు సమర్పించు శ్రీదేవి కంబైన్స్

భలే అబ్బాయిలు

దర్శకత్వం: పేకేటి శివరామ్ B.A.,... నిర్మాత: తోటసుబ్బారావు

ఉత్తు: జోతే పిక్చర్స్, బిడెడ్: జయలక్ష్మి పిక్చర్స్, కైతం: దివ్యదర్శకత్వం

4 వ వారం



విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరివారి శ్రీకృష్ణ. ముద్రణ: వ్యవస్థాపక ఆర్టుప్రింటర్స్, విజయవాడ-4.